www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
బుధవారం 01 మార్చి 2023

గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ

కౌటాల : గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసినట్టు పశు వైద్యాధికారి శ్రీకాంత్ తెలిపారు. మండలంలోని తలోడి గ్రామంలో నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ సోల్ల శంకరమ్మ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మూగజీవాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులు వస్తే ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో యాదవ సంఘం మండల ఉపాధ్యక్షుడు బిట్టుపెల్లి సంతోష్, రైతులు పాల్గొన్నారు.

వాంకిడి : మండలంలోని కమాన గ్రామంలో మంగళవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెందూర్ పవన్ మాట్లాడుతూ మేకలకు, గొర్రెలకు నట్టల నివారణ మందు తప్పనిసరిగా వేయించాలన్నారు. తగు జాగ్రత్తలు తీసుకొని ఎప్పటికప్పుడు డాక్టర్ల సలహాలు తీసుకోవాలని ఆయన రైతులను కోరారు. నట్టల నివారణ మందు 5 ఎంఎల్ మేకలకు, గొర్రెలకు తప్పనిసరిగా వేయాలని, అప్పుడే రోగాలు రాకుండా నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో మండల పశు వైద్యసిబ్బంది గణపతి, రాజు, నరేష్, వినోద్, ఇమ్రాన్‌ఖాన్, లాలాజీ, సంజయ్, సుమన్ పలువురు రైతులు పాల్గొన్నారు.

ప్రజా రక్షణ కోసమే కార్డెన్‌సెర్చ్

దిలావర్‌పూర్ : ప్రజల రక్షణ కోసమే కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని, ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని డీఎస్పీ జీవన్‌రెడ్డి అన్నారు. నర్సాపూర్-జి మండలంలోని తురాటి గ్రామంలో మంగళవారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. అందులో భాగంగా సరైన ధ్రువపత్రాలు లేని 82 వాహనాలను సీజ్ చేశారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండి, వాటిపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధానం గురించి వివరించారు. ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సరైన ధ్రువపత్రాలు వెంట ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ సీఐ శ్రీనివాస్, ఎస్సై పాకాల గీత, సర్పంచ్ ఒడ్సం అశ్విని గోవింద్ రాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



పది విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి : డీఈఓ



నవతెలంగాణ - కౌటాల

పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి అశోక్ అన్నారు. మంగళవారం మండలంలోని గుండాయిపేట్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. పదో తరగతి పరీక్షలపై ఉపాధ్యాయులతో చర్చించారు. పరీక్షలంటే భయమనేది లేకుండా విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా చూడాలని వివరించారు. ఇష్టంగా కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. ప్రత్యేక తరగతుల వివరాలను ప్రీ ఫైనల్ జవాబు పత్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవంలో డీఈఓ మాట్లాడారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సోమయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గావుడె హన్మంతు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కైరిగూడలో కార్మికులకు సన్మానం



రెబ్బెన : బెల్లంపల్లి ఏరియాలోని కైరిగూడ ఓసీపీలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన బైరి చక్రపాణి, సయ్యద్ ఫిరోజ్ షానక్వి, ఉప్పాల కనకయ్య, ఆకుల వెంకటి, సాంబయ్య, గొట్టె రాజనర్సును మంగళవారం ప్రాజెక్టు అధికారి ఉమాకాంత్ సన్మానించారు. ఈ సందర్భంగా ఉమాకాంత్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు విశ్రాంత జీవితాన్ని సంతోషంగా గడపాలన్నారు. అదేవిధంగా బెనిఫిట్స్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీబీజీకేయస్ వైస్ ప్రెసిడెంట్ మార్రోత్ శ్రీనివాస్‌రావు, మేనేజర్ ప్రవీణ్ పాంటింగ్, సేఫ్టీ ఆఫీసర్ రాజేశ్వర్‌రావు, కైరిగూడ ఫిట్ సెక్రటరీ కార్నాదం వెంకటేశ్, పర్సనల్ ఆఫీసర్ వేణు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

గోండ్వాన రత్న అవార్డు అభినందనీయం

జైనూర్ : గోండ్వాన రత్న అవార్డు రావడం గర్వకారణమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావు అన్నారు. మంగళవారం ఎంపీపీ కార్యాలయంలో అఖిల భారత గోండ్వాన మహాసభ జాతీయ ఉపాధ్యక్షుడు సిడాం అర్జును మండల ప్రజాప్రతినిధులతో కలిసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిడాం అర్జు ప్రతి రాష్ట్రంలో జరిగే సమావేశాలకు వెళ్లి ఆదివాసీల ఉన్నతికి ఎంతో కృషి చేశారన్నారు. ఆయన చేసిన కృషికి గోండ్వాన రత్న అవార్డు దక్కించుకున్నారని అభినందించారు. గతేడాది కర్నాటకలో జరిగిన గోండ్వాన గోండి మహాసభలో అక్కడి ప్రభుత్వ ప్రతినిధులు, జాతీ పెద్దలతో గోండ్వాన అవార్డు తీసుకోవడం గర్వకారణమన్నారు. జాతిపై చైతన్యానికి తన జీవితం అంకితం చేశారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు మెస్రం అంబాజీ, పెందూర్ మోహన్, శత్రుగన్, ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రెబ్బెనలో ఉన్నతి కార్యక్రమం



రెబ్బెన : ఎంపీడీఓ కార్యాలయంలో ఉన్నతి కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి శాస్త్రవేత్త తిరుపతి శిక్షణ అందించారు. వంద రోజుల పథకంలో వంద రోజుల పని రోజులను పూర్తి చేసుకొని కష్టపడే తత్వం ఉన్న కూలీలకు, రైతులకు సహజ వ్యవసాయంపై అవగాహన కోసం శిక్షణ అందించారు. ఆర్థిక, సామాజిక స్థితిగతుల్లో పురోగతిని సాధించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త తిరుపతి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో యువతకు, రైతులకు ఉన్న అవకాశాల గురించి తెలియజేశారు. తక్కువ పెట్టుబడితో సహజ సిద్ధంగా సేంద్రియ ఎరువు, జీలుగు, పచ్చిరొట్టను ఎరువుగా వినియోగించి ఎక్కువ దిగుబడి సాధించాలన్నారు. అదేవిధంగా భూసారం పెంచుకోవడం, కూలీల ఖర్చు తగ్గించుకోవడం మొదలైన అంశాల గురించి క్లుప్తంగా వివరించారు. రసాయన ఎరువులు అవసరం మేరకు వాడకం ద్వారా ఎంతో ఆర్థికాభివృద్ధి సాధించవచ్చనే అంశాలపై వివరించారు. కార్యక్రమంలో మల్లేష్, ఐఈసీ నోడల్ అధికారి బుచ్చన్న, ఏపీఓ ఆనంద్, జేఆర్సీ ఉపాధిహామీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

పౌరహక్కులను గౌరవించాలి

పెంచికల్‌పేట్ : మండలంలోని ఎల్లూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రాజన్న ఆధ్వర్యంలో తహసీల్దార్ సరిత పౌరహక్కులపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు సాజిద్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ గోపాల్, వార్డుసభ్యులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

2 వరకు అభ్యంతరాల దరఖాస్తుల స్వీకరణ

కాగజ్‌నగర్ : డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపుకు సంబంధించిన అర్హుల జాబితాలో ఏమైనా అభ్యంతరాలుంటే ఈ నెల రెండో తేదీ వరకు స్థానిక మున్సిపల్ కార్యాలయం లేదా తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని తహసీల్దార్ ప్రమోద్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హుల జాబితాను ఇప్పటికే వార్డుల వారీగా అన్ని వార్డులలో మరియు తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయాలలో ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

ఐక్యంగా గ్రామాభివృద్ధికి పాటుపడాలి

- ఆదిలాబాద్ కలెక్టర్ రాహుల్‌రాజ్



నవతెలంగాణ-భీంపూర్

గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దేందుకు గ్రామస్తులంతా ఐక్యతతో, సామజిక స్ఫూర్తితో అభివృద్ధికి పాటుపడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిఎస్ అన్నారు. మంగళవారం మండలంలోని గుబిడి గ్రామాన్ని ట్రైనీ సహాయ కలెక్టర్‌తో కలిసి కలెక్టర్ సందర్శించారు. గ్రామంలోని పల్లెప్రకృతి వనం, నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్, క్రీడా ప్రాంగణం, పాఠశాల, గ్రామంలోని వీధులను సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థులతో ముచ్చటిస్తూ గుణింతాలు, ఆంగ్ల భాషపై అక్షరమాలను చెప్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల గ్రామమైన గుబిడిని ముక్రా-కె గ్రామం లాగా ఆదర్శంగా తీర్చి దిద్దేందుకు గ్రామస్తులందరూ ఐక్యతతో పని చేయాలన్నారు. బహిరంగ మలవిసర్జన చేయకుండా ప్రతి ఒక్క ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకొని వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, ప్రభుత్వం ఆసరా కల్పిస్తుందని తెలిపారు. మురికి కాలువలలోనికి ఇంట్లోని నీరు వెళ్లకుండా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలన్నారు. వీటి ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని, వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. దోమలు వ్యాప్తి చెందకుండా నీటి నిల్వలు తొలగించాలన్నారు. చేతులను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలన్నారు. డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణంతాక వ్యాధులు ప్రబలకుండా గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు, ఫ్రై డే- డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ, స్వచ్ఛ ఆదిలాబాద్, స్వచ్ఛ గుబిడిగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యాలు బాగుంటే అన్ని పనులు చేసుకోవచ్చని, పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉంటే ప్రతి రోజు పాఠశాలలకు పంపించి మంచి విద్యాబుద్ధులు నేర్పించవచ్చని పేర్కొన్నారు. అనంతరం సెగ్రిగేషన్ షెడ్‌ను సందర్శించి, సేకరించిన చెత్తను సెగ్రిగేట్ చేయాలని, వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని వివరించారు. అనంతరం కరంజి గ్రామంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూమ్ నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించి పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, బాలింతకు కెసిఆర్ కిట్ అందజేశారు. ఆసుపత్రిలో చేపడుతున్న కార్యక్రమాలను మెడికల్ ఆఫీసర్ విజయ సారథి వివరించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలోని ధరణి, వివిధ విభాగాలను కలెక్టర్ సందర్శించారు. ఈ కార్యక్రమాలలో ట్రైనీ సహాయ కలెక్టర్ పి.శ్రీజ, జడ్పీటీసీ సుధాకర్, తహసీల్దార్ మహేంద్రనాథ్, ఎంపీడీఓ శ్రీనివాస్, వైద్య, ఉపాధి హామీ, పంచాయతీ సిబ్బంది, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



రసాభాసగా మున్సిపల్ సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌అర్బన్

మున్సిపల్ సర్వసభ్య సమావేశం మంగళవారం రసాభాసగా సాగింది. చైర్మన్ జోగు ప్రేమేందర్ అధ్యక్షతన సమావేశమైన కౌన్సిల్ ప్రధానంగా 8 అంశాలపై చర్చ, తీర్మానాలు చేసింది. పారిశుధ్య స్త్రీ, పురుష కార్మికులకు 2022-23 సంవత్సరానికి అవసరమయ్యే దుస్తుల కొనుగోలుకు రూ.5లక్షల33వేల73 ప్రతిపాదనకు మున్సిపల్ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయడానికి కౌన్సిల్ ఆమోదముద్ర వేసింది. అదనపు జిల్లా కలెక్టర్ మౌలిక ఆదేశాల మేరకు పి.అనిత అనే కార్మికురాలిని గిరిజన గురుకుల జూనియర్ కళాశాల బాలురలో 2023 సంవత్సరానికి భోజనశాల పరిశుభ్రత కొరకు తాత్కాలిక ప్రాతిపదికన పని చేయడానికి ప్రతిపాదింపబడగా సమావేశం ఆమోదించింది. పట్టణ పరిధిలో వీధి కుక్కల స్వైర విహారంపై వివిధ వార్డుల నుంచి వచ్చిన దరఖాస్తులను దృష్టిలో పెట్టుకొని కుక్కలను పట్టి అటవీ ప్రాంతానికి తరలించడానికి చైర్మన్, కమిషనర్ ముందస్తు అనుమతితో కొటేషన్ పిలిచిన ముగ్గురిలో రూ.500 చొప్పున (ఒక కుక్కకు) అతి తక్కువ రేట్ కోడ్ చేసిన నెల్లూరుకు చెందిన సజ్జ రంగయ్యకు పనిని అప్పగించడానికి తీర్మానం చేశారు. అందుకు రూ.6లక్షలు మున్సిపల్ నిధుల నుండి వెచ్చించడానికి తీర్మానం చేసి ఆమోదించారు. మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌కు సేవలందించిన వెంకట్‌కుమార్ పదవీకాలం పూర్తయినందున అతని స్థానంలో నూతన మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ నియామకం కొరకు కె.శ్రీరామ్, వై. సంజయ్ కుమార్, జె.మల్లికార్జున్, టి. చందుసింగ్ పేర్లను సభ ముందు ఉంచారు. అనంతరం పట్టణంలో పెచ్చుమీరిన కుక్కల బెడదపై కౌన్సిల్ సభ్యులందరూ ముక్తకంఠంతో పరిష్కార మార్గాలపై చర్చకు పట్టుపట్టారు. ముందుగా వార్డు నెంబర్ 43 విద్యానగర్ కౌన్సిలర్ కలాల శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడ చూసినా గ్రామ సింహాలే దర్శనమిస్తున్నాయని, పాదాచారులను, వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. వెంటనే వాటిని పట్టుకోవడానికి చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే వేసవికాలం దృష్ట్యా నీటి ఎద్దడి ఏర్పడకుండా చూడాలని, మిషన్ భగీరథ నీరు లీకేజీలను గుర్తించాలన్నారు. పట్టణంలో అనుమతి లేకుండా వేస్తున్న లే అవుట్లను అధికారులు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఎస్‌డిఎఫ్ నిధుల మళ్లింపుపై ఆరా తీశారు. టెండర్లలో జరుగుతున్న అవకతవకలను గుర్తించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ వివరాలను సభ ముందు ఉంచకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. నెలవారి ఆదాయ, వ్యయాల వివరాలను సభకు అందజేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖానాపూర్ కౌన్సిలర్ ఎం. విజయ్ మాట్లాడుతూ అర్హత లేని అధికారులను ఇష్టారీతిన వివిధ శాఖలలో నియమించడాన్ని తప్పుపట్టారు. శాంతినగర్ కౌన్సిలర్ అజయ్ మాట్లాడుతూ కుళాయిల ద్వారా వచ్చే నీరు పరిశుభ్రంగా లేదని, కలుషితమైన నీటితో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అన్నారు. ఓల్డ్ హౌసింగ్ బోర్డ్ కౌన్సిలర్ అశోక్ మాట్లాడుతూ తన వార్డులో పార్కు పనులు కుంటుపడ్డాయని, రోడ్లకు ఆనుకొని వెలిసిన ఆక్రమణలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. మావల కౌన్సిలర్ రఘుపతి మాట్లాడుతూ తన కాలనీలో టెండర్ పూర్తయిన పార్కు పనులను ప్రారంభించలేదని, వెంటనే పనులను వేగవంతం చేయాలని అన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ జహీర్ రంజాని, కమిషనర్ శైలజ, సానిటరీ ఇన్స్‌స్పెక్టర్ నరేందర్, ఎంఈ తిరుపతి, ఏఈ సాయి కిరణ్, టిఓ మమత, ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, కౌన్సిలర్లు కృష్ణ యాదవ్, గజ్జు, కృష్ణతో పాటు పలువురు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.



విద్యా నైపుణ్యాలు పెంపొందించుకోవాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

విద్యార్థులు విద్యా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి శ్రీధర్‌సుమన్ అన్నారు. మంగళవారం కాగజ్‌నగర్‌లో వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీధర్‌సుమన్ మాట్లాడుతూ విద్యార్థులకు మాధ్యమిక విద్య కీలకమని అన్నారు. ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే ఇంటర్ తర్వాత మంచి కోర్సులను ఎంచుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అనూప్‌తో పాటు లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

13 మందికి కంటి పరీక్షలు

కాగజ్‌నగర్ : కాగజ్‌నగర్ పట్టణంలోని కిమ్స్ ఆసుపత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్వీసు సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి పరీక్షా శిబిరంలో 13 మందికి పరీక్షలు నిర్వహించారు. ఇందులో ఎనిమిది మందిని ఆపరేషన్లకు ఎంపిక చేశామని, వీరికి లయన్స్ క్లబ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్లు చేయించనున్నట్లు సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అనిత తెలిపారు.

ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజాలైఫ్ కేర్ ఆసుపత్రిలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 59 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా. 26 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేశారు. వీరికి విడతల వారీగా ఆపరేషన్లు చేయించనున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు తెలిపారు.

ఆదివాసుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



నవతెలంగాణ-ఆదిలాబాద్‌అర్బన్

ఆదివాసుల అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. మంగళవారం స్థానిక రామ్ లీలా మైదానంలో ఆదివాసీ ప్రధాన్ సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హీరా సుక్క జయంతి వేడుకలలో ఎమ్మెల్యే జోగు రామన్న, నిజామాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ విఠల్‌రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ఆదివాసుల పట్ల చిత్తశుద్ధితో ఉన్నారన్నారు. ముందుగా హీరా సుక్క చిత్రపటానికి పూజలు చేశారు. ఆదివాసీ ప్రధాన్‌లు చేసిన నృత్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ ప్రధాన్ సమాజంలో ఒకరినొకరు అన్న అక్క అనే వరసలతో పిలుచుకున్నే గొప్ప సంస్కారం ఉందని, అందుకే ఆ సమాజంం అంటే తనకు ఎంతో ఇష్టమని చెప్పారు. తమ ప్రభుత్వం కూడా అనేక పదవులు వారికి ఇచ్చి సముచిత స్థానం కల్పించిందని గుర్తు చేశారు. నామినేటెడ్ పదవుల్లో కూడా ఎస్టీ మహిళను ఉంచిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. రాబోయే రోజుల్లో కూడా రాజకీయ రంగంలో ప్రధానులకు మరింత చోటు కల్పిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, జడ్పీటీసీల ఫోరం అధ్యక్షులు తాటిపల్లి రాజు, దుర్గం ట్రస్ట్ చైర్మెన్ దుర్గం శేఖర్, ప్రధాన్ సమాజ్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.పి ప్రధాన్, జిల్లా అధ్యక్షుడు దుర్వ నగేష్, జీవ వైవిధ్య మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు మర్సుకోల తిరుపతి, ప్రధాన్ సమాజ్ పెద్దలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆస్తులను ఏసీబీతో తనిఖీ చేయించాలి



నవతెలంగాణ-ఉట్నూర్

ఎమ్మెల్యే రేఖా నాయక్, భర్త శ్యామ్ నాయక్ అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని, వారి ఆస్తులపై ప్రభుత్వం వెంటనే ఏసీబీతో తనిఖీ చేయించాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జు డిమాండ్ చేశారు. మంగళవారం ప్రెస్‌భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో గ్రామపంచాయతీల ట్రాక్టర్ కొనుగోలులో అవినీతికి పాల్పడ్డారని, మైనారిటీ పాఠశాలలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల భర్తీకి అభ్యర్థుల నుంచి లక్షకుపైగానే వసూలు చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యే కాకముందు ఎన్నికల కమిషన్‌కు అందజేసిన ఆస్తుల విలువ కంటే రెండింతలు సంపాదించారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి విషయంలో కమిషన్ తీసుకోనిదే పనులు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే భర్త శ్యామ్‌నాయక్ వృత్తిపరంగా జగిత్యాల జిల్లా రవాణా అధికారిగా కొనసాగుతున్నప్పటికీ నామమాత్రంగా విధులకు హాజరవుతూ రాజకీయం చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని డబ్బులు ఇవ్వాలని జిల్లా రవాణా శాఖ అధికారులను బెదిరిస్తున్నారని ఆరోపించారు. రాజకీయాల్లో రావాలని ఉంటే ఉద్యోగానికి రాజీనామా చేయాలని తెలిపారు. ఎమ్మెల్యే దంపతులు అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.

బాల్య వివాహాల నియంత్రణకు కృషి చేయాలి



నవతెలంగాణ - పెంచికల్‌పేట్

బాల్య వివాహాల నియంత్రణకు కృషి చేయాలని తహసీల్దార్ సరిత, చైల్డ్‌లైన్ ప్రొటెక్షన్ అధికారి శ్రీమతి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాల్య వివాహాలు జరుగుతున్నట్టు ముందస్తు సమాచారం రావడంతో మంగళవారం మండలంలోని ఎలుకపెల్లి, బొంబాయిగూడ గ్రామాలకు సంబంధించిన కొన్ని కుటుంబాలను వారు సందర్శించి పిల్లల తల్లిదండ్రులకు చైల్డ్‌లైన్ కౌన్సిలర్ జాన్సీరాణితో కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాల నియంత్రణకు తల్లిదండ్రులపై పూర్తిస్థాయిలో బాధ్యత ఉంటుందని, బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి వారికి అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నియంత్రణ రెండు స్థాయిల్లో జరపవచ్చన్నారు. వివాహానికి ముందే ఆపేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. బాల్య వివాహాలు జరగకుండా అంగన్‌వాడీ టీచర్లు బాల్య వివాహాలపై ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉండాలని భావిస్తే 1098 నెంబర్‌కు కాల్ చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీడీపీఓ విజయలక్ష్మి, ఐటీడీఏ సూపర్‌వైజర్ హసీనా, అంగన్‌వాడీ టీచర్లు శ్రీలత, కమలాదేవి, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఆశావర్కర్ రాజేశ్వరి, కారోబార్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

విద్యార్థులకు మౌళిక సదుపాయాలు

- డిప్యూటీ డైరెక్టర్ చందన



నవతెలంగాణ - జైనూర్

గిరిజన విద్యార్థులు విద్యలో రాణించడానికి అన్ని మౌళిక సౌకర్యాలు కల్పిస్తున్నామని విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ చందన అన్నారు. మంగళవారం మండలంలోని పలు ఆశ్రమ పాఠశాలల్లో డీడీ మణెమ్మతో కలిసి పర్యటించారు. విద్యపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలలో విద్యాభివృద్ధి కోసం అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఆశ్రమ పాఠశాలలో ప్రత్యేకంగా ఆధునిక విద్యపై దృష్టి పెట్టినట్టు తెలిపారు. ప్రతి విద్యార్థికి కంప్యూటర్ పరిజ్ఞానం అందించేందుకు కంప్యూటర్ తరగతులు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. రాబోయే రోజుల్లో పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణులయ్యేలా బోధించాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులను కంప్యూటర్ విద్యపై ప్రశ్నలు అడుగగా సమాధానం చెప్పిన వారిని ప్రశంసించారు. అనంతరం ఉపాధ్యాయులను ప్రభుత్వం నుండి అందిస్తున్న మౌళిక సదుపాయాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జైనూర్ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోనేరావు, వార్డెన్ గజానంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికి విరమణ సహజం

నవతెలంగాణ - బెజ్జూర్

ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఉద్యోగ విరమణ పొందడం సహజమని ఎంపీపీ రోజారమణి అన్నారు. మంగళవారం రైతువేదికలో ఎంపీపీ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేసిన బొజ్జ బానయ్య ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగంలో ఉన్నప్పుడు చేసిన సేవలను ఆమె ప్రశంసించారు. అనంతరం శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పుష్పలత, ఎంపీడీఓ మాధవి, కార్యాలయం సూపరింటెండెంట్ తోటాజీ, పీఏసీఎస్ చైర్మన్ ఓం ప్రకాష్, ఎంపీఓ రమేష్‌రెడ్డి, ఏపీఓ చంద్రయ్య, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అధ్యాపక పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలి


నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జలగం అనిత మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కంప్యూటర్ సైన్స్(అప్లికేషన్) సబ్జెక్ట్ ఒకటి ఖాళీ ఉందని తెలిపారు. పీజీకి సంబంధించిన సబ్జెక్టులలో 55శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ వారికి 50శాతం మార్కులు కలిగి ఉండాలని అన్నారు. అర్హులైన అభ్యర్థులకు మార్చి 4న కళాశాలలో ధృవీకరణ పత్రాలు అందజేయాలని, మార్చి 6వ తేదీన కళాశాలలో ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు. పీహెచ్డీ, నెట్, సెట్ అర్హత ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. బోధన అనుభవం ఉన్నవారికి అదనపు అర్హతగా పరిగణిస్తామన్నారు.

ఆయిల్‌ఫాం తోటలను సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-దిలావర్‌పూర్

మండలంలోని గుండంపల్లి గ్రామంలో రైతులు పండిస్తున్న ఆయిల్ ఫామ్ తోటలను మంగళవారం కలెక్టర్ వరుణ్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో అధికంగా ఆయిల్ ఫాం తోటలు పండించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. మండలంలో అధిక ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పండించేలా రైతులను ప్రోత్సహిస్తున్న ఏఓ శ్రవంతి మండల అధికారులను ఆయన అభినందించారు. ఎంపీటీసీ వేలాల అమృత చిన్నారెడ్డి తోటను సందర్శించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు, అధికారులు, రైతులు ఉన్నారు.



ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

- ఆకట్టుకున్న ప్రదర్శనలు
- పురాతన నాణాలను ప్రదర్శించిన విద్యార్థులు

నవతెలంగాణ-ఖానాపూర్ రూరల్

మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో జాతీయ సైన్స్‌డేతో పాటు ఫుడ్ ఫెస్టివల్‌ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థినీ, విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిట్స్‌ని స్థానిక సర్పంచ్ సాగి సువర్ణ లక్ష్మణరావు, పీఏసీఎస్ చైర్మెన్ ఇప్ప సత్యనారాయణరెడ్డిలతో పాటు పలువురు వీక్షించారు. ఈ సందర్భంగా 30 సైన్స్ ఎగ్జిబిట్స్‌తో పాటు 1635వ సంవత్సరం నుండి ప్రస్తుత చలామణిలో ఉన్న కరెన్సీ నోట్లు, నాణాలు వరకు విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించారు. అలాగే విదేశాలకు సంబంధించిన నాణాలు, కరెన్సీలను కూడా ప్రదర్శించడం అభినందనీయమని పలువురు విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి కృష్ణను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వికలాంగుల రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ పెట్టం సుధాకర్, విద్యా కమిటీ చైర్మెన్ భువనేశ్వర్‌లతో పాటు పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

నార్నూర్: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురష్కరించుకుని మంగళవారం ఉమ్మడి మండలంలోని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉపాధ్యాయులు విద్యావేత్త సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జామడ ఆశ్రమ బాలికల పాఠశాల, మండల కేంద్రంలోని కేజీబీవీ, తాడిహత్నూర్‌లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలతో పాటు తదితర పాఠశాలలో విద్యార్థులు సైన్స్ ప్రాజెక్ట్ తయారు చేశారు. మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ ఆశన్న, ప్రధానోపాధ్యాయుడు నెహ్రూ, ఎస్ఓ హిమబిందు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, పీడీ విశ్వనాథ్, హరిచంద్, సునీత, పుష్పలత, గంగాధర్, బాలాజీ, సుజాత, రాజు, మల్కు, కస్తూరి గణపతి, రాజు, లక్ష్మణ్, గోపాల్ పాల్గొన్నారు.



ఆదిలాబాద్‌టౌన్‌లో..

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కళాశాలలో ఒకరోజు ఎగ్జిబిషన్ నిర్వహించారు. భౌతిక శాస్త్రము, రసాయన శాస్త్రము, వృక్ష శాస్త్రము, జంతు శాస్త్రము విభాగాలకు చెందిన ప్రయోగశాలలో ప్రయోగ పరికరాలను మోడల్స్‌ను సున్నితంగా ఏ విధంగా వాడాలో వివరించారు. వృక్ష శాస్త్ర విభాగం తరపున క్విజ్ పోటీలు నిర్వహించారు. రసాయన శాస్త్రం విభాగం తరపున ఉపన్యాస పోటీలు, జంతు శాస్త్ర విభాగం తరపున ప్రసిద్ధ భారతీయ శాస్త్రవేత్తల గురించి పోస్టర్ ప్రదర్శన పోటీలు నిర్వహించారు. అలాగే రసాయన శాస్త్రం ఉపన్యాసకుడు రఘునాథ్ సేకరించిన పురాతన నాణాలు, భారతీయ కరెన్సీ నోట్ల ప్రదర్శన విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నది. ఇందులో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రిన్సిపల్ కెప్టెన్ జగ్‌రామ్ అంతర్వేది చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్ అధ్యాపకులు డా.శ్రీనివాస్, ప్రతాప్ సింగ్, రఘునాథ్, సంతోష్ కుమార్, రమేష్, సాయిప్రసాద్, తిరుపతి డా. ఎం. నర్సింగరావు, విజయ్ కుమార్, అష్రఫ్ అలీ, బి.అనిత, పుష్పాలత, సలేహ, ఆఫ్రీన్, కే.రాజ్‌కుమార్, డి.రాజ్ కుమార్, శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, డా.రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



నార్నూర్‌లో..

బాసర: బాసర ఆర్జీయూకేటీ యూనివర్సిటీలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ సైన్స్ ప్రాధాన్యతను నేటి అవసరాలకు అనుగుణంగా ఎలా ఉపయోగించుకోవాలో విద్యార్థులకు వివరించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వస్తున్నటువంటి సవాళ్లను తగ్గించడంలో మానవ సంక్షేమానికి భరోసా ఇవ్వడంలో శాస్త్రీయ జ్ఞానము విస్తృత పరచాలని అన్నారు. ఇందులో విద్యార్థులు యువత పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ కవిత మాన్యం, రాంబాబు గుండ్ల, యూనివర్సిటీకి చెందిన రాకేష్‌రెడ్డి, డి శోభాదేవి, చింత నరేష్, అధ్యాపకులు సాయికృష్ణ, మధుసూదన్, రామారావు, శ్రీనివాస్, రాకేష్, రోషన్, మండ సతీష్ కుమార్, విఠల్, కాశన్న, విద్యార్థులు పాల్గొన్నారు.



తలమడుగులో..

తలమడుగు: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా సీవీ.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖోడద్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు డి.సురేఖ, ఏ.లక్ష్మి విద్యార్థిని, విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి, డి.వెంకన్న, సుకుమార్ పేట్కులే, వాసుదేవ్, ఎస్.సురేఖ, మమత, కిరణ్ కుమార్ ఆయా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భగీరథ తాగు నీరు రావడం లేదని రోడ్డుపై నిరసన



నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని నాగల్‌కొండ గ్రామంలో భగీరథ తాగు నీరు రావడం లేదని మంగళవారం గ్రామ మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డుపై నిరసన వ్యక్తం చేసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ప్రభుత్వం ఇంటింటికీ భగీరథ నీరు అందించాలనే లక్ష్యంలో కోట్లకు కోట్లు నిధులు కేటాయించినప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో గ్రామానికి నీరు సరఫరా కావడం లేదని మండిపడ్డారు. గ్రామంలో ఏర్పాటు చేసిన బోరుతో పదిహేను రోజుల నుండి బోరు మోటారు పాడై నీరు రావడం లేదని అన్నారు. ఈ విషయంపై గ్రామ సర్పంచ్ సునీత నారాయణ్‌ను వివరణ కోరగా పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో భగీరథ నీరు రావడం లేదని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోడం లేదని తెలిపారు. బోరులో పాడైన మోటార్‌ను రిపేర్ కోసం పంపినట్లు తెలిపారు. ఎండాకాలం రాకముందే ఈ సమస్య ఉంటే ముందు ముందుకు ఎండాకాలంలో నీటి పరిస్థితి ఏంటని వాపోయారు. ఇప్పటికైన భగీరథ అదికారులు స్పందించి భగీరథ నీరు వచ్చే విధంగా చూడాలని కోరారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన విజయ డెయిరీ మాజీ చైర్మెన్

నవతెలంగాణ-తలమడుగు

మంచిర్యాల జిల్లా కేంద్రంలో మాజీ డీసీఎంఎస్ చైర్మెన్ కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాతృమూర్తి సావిత్రమ్మ గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో మంగళవారం విజయ డెయిరీ మాజీ చైర్మెన్ లోక భూమారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో డీసీఎంఎస్ చైర్మెన్ లింగన్న, పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

నేడు శనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-సారంగాపూర్

మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో బుధవారం కౌట్ల(బి)సొసైటీ అధ్వర్యంలో శనిగల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు సొసైటీ చైర్మెన్ ఐర నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు పండించిన శనిగలను కొనుగోలు కేంద్రానికి తెచ్చి విక్రయించి, క్వింటాల్‌కు రూ.5,335 ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తెలిపారు.

పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడమే సీఎం కేసీఆర్ ధ్యేయం

నవతెలంగాణ-సిరికొండ

పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడమే సీఎం కేసీఆర్ ధ్యేయమని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. మంగళవారం మండలంలోని సుంకిడి, పొన్న గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా నూతనంగా నిర్మించిన భవనాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని అన్నారు. పేద విద్యార్థుల కోసం ఎన్నో గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయడమే కాకుండా, సన్న బియ్యం, మంచి పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని అన్నారు. అనంతరం గత కొన్ని నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త రాథోడ్ సుభాష్ కుటుంబ సభ్యులకు పార్టీ ఇన్సూరెన్స్ రూ.2లక్షల చెక్కును అందజేశారు. కార్యకర్తలకు అండగా నిలవాలనే ఉద్యేశంతో పార్టీ సభ్యత్వం కలిగి ఉన్న వారికి బీమా కింద రూ.2లక్షలను అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ ప్రణీత, తహసీల్దార్ సర్ఫరాజ్ నవాజ్, ఇన్‌చార్జీ ఎంఈఓ రాథోడ్ ఉదయ్ రావ్, జెడ్పీటీసీ చంద్రకళ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలాజీ, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు అశోక్, నాయకులు బషీర్, ఇక్బాల్, శంకర్, గోవింద్, జాదవ్ అనిత, రోహిదాస్ పాల్గొన్నారు.

తెలంగాణ బచావో పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-ఖానాపూర్ రూరల్



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కేసీఆర్ అరాచకాలను అరికట్టేందుకు ప్రజలు సన్నద్ధం కావాలని టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు తిలక్‌రావ్ ఉద్ఘాటించారు. మంగళవారం టీజేఎస్ జాతీయ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం సారధ్యంలో హైదరాబాద్ నగరంలోని జాతీయ కార్యాలయంలో తెలంగాణ బచావో పోస్టర్లను ఆవిష్కరించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పాలన, ప్రజా వ్యతిరేక విధానాలు అరికట్టేందుకు ప్రజలు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

మండలంలోని చిట్యాల్ బోరి గ్రామానికి చెందిన ముత్యాల్(40) మంగళవారం తన చేనులో పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు 108కు సమాచారం అందించగా వెంటనే స్పందించిన 108 సిబ్బంది కార్తీక్ సింగ్, రమేష్‌లు ప్రథమ చికిత్స చేసి రిమ్స్‌కు తరలించారు. ప్రస్తుతం వ్యక్తి చికిత్స పొందుతున్నట్టు డాక్టర్లు పేర్కొన్నారు.

సీవీ రామన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సీవీ రామన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని డైట్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్స్ డే ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డైట్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ కిరణ్ మాట్లాడుతూ సీవీ రామన్ గొప్ప శాస్త్రవేత్త అని, గొప్ప దేశభక్తుడని అన్నారు. ఆయన జీవితం మొత్తం దేశ అభివృద్ధి కోసం పాటుపడిన వ్యక్తి అన్నారు. అలాగే అతని పరిశోధనల ద్వారా మొదటి సైన్స్ నోబుల్ బహుమతి పొందడం మన దేశానికి గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా సైన్స్ దినోత్సవాన్ని సైన్స్ శాస్త్రీయత మీద జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సంతోష్ కుమార్ మాట్లాడుతూ మనం నేర్చుకున్న సైన్సు నిమిత్త జీవితానికి అనువహించుకొని తద్వారా మూఢనమ్మకాలు లేకుండా మనం శాస్త్రీయంగా ఆలోచించి అభివృద్ధి చెందాలని అన్నారు. జనవిజ్ఞాన వేదిక మూఢనమ్మకాలు లేని తెలంగాణ రూపొందించడం కోసం కృషి చేస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి మంత్రి పరామర్శ

నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలకేంద్రానికి చెందిన పూజారి రమేష్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలిసి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మంగళవారం బాధితున్ని పరామర్శించారు. త్వరగా కోరుకోవాలని ఆకాంక్షించారు.

బాసర ఆలయ హుండీ ఆదాయం రూ.65 లక్షలు

నవతెలంగాణ-బాసర

బాసర సరస్వతి దేవి అమ్మవారికి భక్తులు సమర్పించిన హుండీ కానుకలను మంగళవారం ఆలయంలోని రూ.150 అక్షరాభ్యాస మండపంలో లెక్కింపు నిర్వహించినట్లు ఆలయ ఈఓ విజయ రామారావు తెలిపారు. పోలీసు సిబ్బంది ఆలయ అధికారుల సమక్షంలో లెక్కింపు నిర్వహించగా నగదు రూ.65లక్షల 68వేల 864 రూపాయలు, మిశ్రమ బంగారం 102గ్రాములు, మిశ్రమ వెండి 2 కిలోల 340 గ్రాములు, విదేశీ కరెన్సీ 19 డాలర్లు లభించాయని ఈ ఆదాయం ఆలయానికి 48 రోజుల్లో సమకూరిందని ఆలయ ఈఓ తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో దేవస్థాన, గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, హోంగార్డ్స్ వాగ్దేవి, సొసైటి సభ్యులు రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా పోచమ్మ ఆలయ వార్షికోత్సవం

నవతెలంగాణ-దిలావర్‌పూర్

మండలంలోని న్యూలోలం గ్రామంలో గ్రామ దేవత పోచమ్మ తల్లి ఆలయ నాలుగో వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం పూజారులు సంతోష్ శర్మ, నరేష్ శర్మ, యోగేష్ శర్మ ఆధ్వర్యంలో పుణ్యవచనం, మహాగణపతి, గౌరీపూజ, నవగ్రహ అష్టదిక్పాలక పూజలను నిర్వహించారు. గ్రామ దేవత పోచమ్మ తల్లికి పంచామృతములతో అభిషేకం, హోమాది కార్యక్రమాలను నిర్వహించారు. ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆలయ సమీపంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఓడ్నం సవిత కృష్ణ, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- ఎంపీపీ తూము లక్ష్మీబాయి

నవతెంగాణ-కుభీర్

ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ తూము లక్ష్మీబాయి అన్నారు. మంగళవారం ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు హజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు తమ, తమ పరిధిలోని ప్రగతి నివేదికను చదివి వినిపించారు. విద్యుత్ శాఖ అధికారి తమ ప్రగతిని నివేదికను వినిపిస్తుండగా సిరిపెల్లి సర్పంచ్ పబ్బు రాజేందర్ తమ గ్రామంలో గత కొన్ని రోజులుగా ఇనుప కరెంట్ స్తంబానికి కరెంటు వస్తుందని దానికి తగిలి పశువులు చని పోతున్నాయని అన్నారు. అలాంటి సంఘనలు ఏమి జరుగలేదని సమాధానామిచ్చారు. దానిని పరిశీలిస్తామని పేర్కొన్నారు. అదే విధంగా వ్యవసాయ శాఖాధికారి వికార్ హైమద్ మాట్లాడుతూ మండలంలో 16,643 మంది రైతులకు, రైతుబంధు కింద రూ.25కోట్ల 12లక్షల 66వేలను రైతుల ఖాతాలో జమచేయడం జరిగిందని తెలిపారు. రైతు భీమా 10,855 అర్హులుగా ఉన్నప్పటికీ 38మంది రైతులు మరణించారని, అందులో 31మంది రైతుల ఖాతాలో రూ.5లక్షల నామీనికి అందజేయడం జరిగిందని అన్నారు. మిగత 7గురు రైతులకు త్వరలోనే అందజేస్తామని అన్నారు. అదే విధంగా రబీ సీజన్‌లో శనగపంట 9,068 ఎకరాలు, మొక్కజొన్న 8,019 ఎకరాలు జొన్న 2322 ఎకరాలు, పంటలను సాగు చేయడం జరిగిందని అన్నారు. దీంతో ప్రభుత్వం ద్వారా శనగలు కొనుగోళ్ల కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఆయా గ్రామంలో రైతులకు ఆన్‌లైన్ చేయకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని కోఆప్షన్ సభ్యుడు దత్తుహరి పటేల్ అన్నారు. విద్యాశాఖ అధికారి, రెవెన్యూ, అటవీశాఖ, తమ తమ శాఖల పరిధిలో ఉన్న నివేదికలను చదివి వినిపించారు. సమావేశానికి హజరైన అధికారులు మిగతా శాఖల సమావేశం జరిగేటపుడు మాపని ఏమిలేదన్న భావనతో ఫోన్‌లకు పరిమితమయ్యారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన అధికారులు, సమస్యలను విస్మరించి, ఫోన్‌లకు పరిమితమయ్యారని పలువురు చర్చించుకున్నారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సమావేశానికి అందరూ హజరై సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని అన్నారు. మండల సమావేశంలో జెడ్పీటీసీ అల్కాతాయి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ కవిరాజ్, మండలంలోని సర్పంచ్‌లు సంఘం అధ్యక్షుడు దత్తుగౌడ్, మండల విద్యాధికారి చంద్రకాంత్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఆర్జీయూకేటీ అభివృద్ధికి సహకారం అందిస్తాం

- నిర్మల్ జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి



నవతెలంగాణ-బాసర

ఆర్జీయూకేటీ యూనివర్సిటీ అభివృద్ధికి ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి అన్నారు. మంగళవారం యూనివర్సిటీని సందర్శించిన అనంతరం కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ వరుణ్ రెడ్డి యూనివర్సిటీకి చెందిన వివిధ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పరిపాలన, అకాడమిక్స్, విద్యార్థి సంక్షేమ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఈ ప్రోక్యూర్‌మెంట్ అధికారులతో సమీక్షా చేపట్టి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. యూనివర్సిటీలో నిర్వహించిన అటల్ ఇన్నోవేషన్ అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ పరిధిలో ఉన్న వనరులను యూనివర్సిటీకి అందిస్తామని అన్నారు. ఇంజనీరింగ్ మొదటి సంవత్సర విద్యార్థులు అవకాశాలు మెరుగుపర్చుకోవడానికి ఇది చక్కని వేదికని అన్నారు. విజన్ 20-27తో పని చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు జయాపజయాలు అధిగమిస్తూ ముందుకు వెళ్లే వారే ఉన్నతస్థాయికి చేరుకుంటారని అన్నారు. వీసీ వెంకటరమణ మాట్లాడుతూ యూనివర్సిటీలో డిజైనింగ్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్ నెలకొల్పేందుకు అందిస్తున్న సహకారాలపై కృతజ్ఞతలు తెలిపారు. ఏబీసీటీ హబ్ సీఈఓ రాజేష్ కుమార్ మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో నూతన ఆవిష్కరణలు చేయాలని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ నూతన ఆవిష్కరణపై విద్యార్థులు ప్రత్యేక దృష్టి సాధించాలని సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతోగానో దోహదపడతాయని డైరెక్టర్ సతీష్ కుమార్ పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ యూనివర్సిటీ అధికారులు యూనివర్సిటీలోని పలు విభాగాలను సందర్శించారు. విద్యార్థులకు యూనిఫామ్స్ షూస్‌నూ కలెక్టర్ వరుణ్ రెడ్డి యూనివర్సిటీ అధికారులు పంపిణీ చేశారు. యూనివర్సిటీకి మొదటిసారిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డిని యూనివర్సిటీ ఉన్నతాధికారులు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వెంకటరమణ డైరెక్టర్ సతీష్ కుమార్ ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఓర్వలేకనే ఆరోపణలు

- మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

నవతెలంగాణ-లక్ష్మణచాంద

తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి రోజు రోజుకి ఆదరణ పెరుగుతుందని, దానిని చూడలేకనే బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణ స్థలం ఎంపిక తాము చేసింది కాదని, రాష్ట్ర స్థాయి కమిటీ నివేదిక మేరకే అక్కడ కలెక్టరేట్ భవన్ నిర్మాణం జరుగుతుందని స్పష్టం చేశారు. కానీ నిర్మల్ జిల్లా కేంద్రంలో సమీకృత కలెక్టరేట్ భవన సముదాయ నిర్మాణ కోసం స్థల ఎంపిక విషయంలో పనిగట్టుకొని బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. తన స్వగ్రామం ఎల్లపల్లి శివారులో తనకు, నా కుటుంబ సభ్యులకు భూములు ఉన్నందువల్ల ఇక్కడ కలెక్టరేట్ నిర్మాణం చేస్తున్నామని విమర్శలు చేస్తున్నవారు. అక్కడ భూములు ఉన్నట్లు నిరూపిస్తే ఆ భూములన్నీంటిని తెల్లకాగితం మీద సంతకం చేసి వాళ్లకే రాసిస్తానని సవాలు విసిరారు. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులు నిరాధార ఆరోపణలు చేయడం మానుకొని ప్రజలకు సేవ చేయాలని సూచించారు.



పోడు భూములకు పట్టాలివ్వాలి

నవతెలంగాణ-ఖానాపూర్

ఎన్నో ఏండ్లుగా ఆదివాసులు, గిరిజనులు, పేదలు సాగుచేసుకుంటున్న పోడుభూములకు ప్రభుత్వం పట్టాలివ్వాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జె.రాజు డిమాండ్ చేశారు. మంగళవారం ఖానాపూర్ మండలంలోని సత్తాన్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, అటవీ భూములను, అటవీ సంపదను బడా కార్పొరేట్ కంపెనీలకు, బహుళ జాతి కంపెనీలకు కట్టబెడుతున్నారని అన్నారు. ఏండ్లుగా అటవీని నమ్ముకుని పోడు భూముల వ్యవసాయం చేసుకొని జీవిస్తున్న ఆదివాసులు, గిరిజనులు, పేదలు సాగు చేసుకుంటున్న భూముల నుండి వారిని వెళ్లగొట్టే ప్రయత్నం చేస్తోందని అన్నారు. అటవీ సంరక్షణ నియమాలు-2022ను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, సీఎం కేసీఆర్ కేంద్రానికి లేఖ రాయాలని డిమాండ్ చేశారు. 2006 అటవీ హక్కుల చట్టాన్ని అనుసరించి పోడు సాగుదారులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ చేస్తానంటూ ఊరిస్తున్నారని అన్నారు. అమలుకు ప్రయత్నించడం లేదని వెంటనే రైతు రుణమాఫీ అమలు చేయాలని అన్నారు. ధరణి పోర్టల్ వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతుల తమ భూముల సమస్యలను పరిష్కరించలేక ధరణి పెద్ద గుదిబండలా మారిందని అన్నారు. అందుకు ధరణి వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని దీని ఫలితంగా వ్యవసాయ రంగం సంక్షోభంలోకి నెట్టి వేయబడుతుందని అన్నారు. భారత రైతును బలిపీఠంపై నిలబెట్టే పాలకుల విధానాలను వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కె.సర్దార్, గోపి నర్సయ్య, సునారికారి రాజేష్, వెంకటేష్, భూక్య విలాస్, లింగన్న, దేవా భోజన్న, గొనె స్వామి, గుట్ల ప్రసాద్, గంగన్న పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

విద్యార్థులు చిన్ననాటి నుండే క్రమశిక్షణను అలవర్చుకుంటూ జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. మంగళవారం పట్టణంలోనీ మహమ్మదీయ ఉర్దూ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హజరయ్యారు. అనంతరం పలువురు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాలను వెలికితీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయని అన్నారు. చిన్నారులు తమ గురువుల మార్గ నిర్దేశంలో నడుస్తూ ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, పట్టణ మైనారిటీ కార్యదర్శి అశ్రాఫ్, నాయకులు ఇర్ఫాన్, అబుజర్, జాకీర్ జఫ్ఫార్ ఖాన్, రఫిక్ ఖాన్ పాల్గొన్నారు.

జిల్లాస్థాయి హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలు

నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి స్టేడియం మంగళవారం జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్, సీనియర్ మహిళల విభాగంలో జిల్లాస్థాయి హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు. ఈ క్రీడలలో ఎంపికైన క్రీడాకారులను మార్చి 1న హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలో పాల్గొంటారని అడక్ కమిటీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ రవికుమార్, కోకన్వీనర్ పెంచాల శ్రీధర్, కమిటీ సభ్యులు తుండ్ల శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో క్రీడాకారులు, సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు విటల్, పున్నం, రాజేష్, రవి, మహేందర్, వెంకటేష్, సాయికుమార్, ప్రేమ్ సాయి, నిరోష్, రాహుల్, మహేష్ పాల్గొన్నారు.

రజక వృత్తిదారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

నవతెలంగాణ-మంచిర్యాల




తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం మంచిర్యాల జిల్లా మూడవ మహాసభ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా తంగేళ్లపల్లి వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా పాయిరాల రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా మీద నమ్మకం ఉంచి మమ్మల్ని ఎన్నుకున్న రజక సంఘం నాయకులు అందరికీ, రజక వృత్తిదాల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైళ్ళ ఆశయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజులలో రజకు వృత్తిదారులందరూ ఏ సమస్యల అయినా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా చైతన్యవంతం చేస్తామని, రజక వృత్తిదారులందరూ ఏకం చేసి మరింత బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.

కడెం ఆయకట్టుకు సాగు నీరందించాలి

- రైతులకు మద్దతుగా నిరవధిక దీక్ష



నవతెలంగాణ-దండేపల్లి

కడెం ఆయకట్టు పంటల సాగు కొరకు నీరు అందించాలని కాంగ్రెస్ జడ్పీటీసీ గడ్డం నాగమణిత్రిమూర్తి డిమాండ్ చేశారు. మంగళవారం రైతులకు మద్దతుగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాగు నీరందక పంటలన్నీ ఎండిపోతున్నాయని, రైతులు ఆవేదన చెందుతున్న పట్టించుకునే వారే లేరని అన్నారు. ఇటు గూడెం లిఫ్ట్ నీరు అందక అటు కడెం సాగు మీద రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీకి చెందిన పదమూడు మంది ఎంపీటీసీలు, సర్పంచులు నాయకులు ఆమర నిరాహార దీక్షకు పూనుకున్నట్లు పేర్కొన్నారు. కడెం ఆయకట్టు 28 డిస్ట్రిబ్యూటరి చివర వరకు నీరు అందిస్తామని లిఖితపూర్వక హామీ ఇస్తేనే దీక్ష విరమిస్తామని ఆమె స్పష్టం చేశారు. ఇరిగేషన్, వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులు దీక్ష విరమించేందుకు విఫల యత్నం చేశారు. కడెం నీరు వదిలితే గాని దీక్ష విరమించమని భీష్మించుకుని కూర్చున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులు అక్కల వెంకటేశ్వర్లు, కంది సతీష్, ఎంపీటీసీలు ముత్యాల శ్రీనివాస్, బొడ్డు కమలాకర్, కొంగల నవీన్, తోట మోహన్, సర్పంచులు బుఖ్య చంద్రకళ, బిల్లకురి శంకరయ్య, యూత్ నాయకులు ఆకుల దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన అధికారులకు, కార్మికులకు సన్మానం



నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో పదవి విరమణ పొందిన డీజీఎం పర్సనల్ గోవిందరాజును మంగళవారం శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్సనల్ విభాగంలో పనిచేయటం చాలా కష్టంతో కూడుకున్నదని, అలాంటి పనిని గోవిందరాజు సౌమ్యంగా, కంపెనీ నియమాలను పాటిస్తూ వ్యవహరించేవాడని తెలిపారు. అందరితో స్నేహభాగంగా ఉండేవాడని కొనియాడారు. ఉద్యోగ విరమణ తర్వాత జీవితాన్ని సుఖశాంతులతో గడపాలని కోరారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ త్యాగరాజు, సీఎంఓఏఐ అధికారుల సంఘం అధ్యక్షుడు అబ్దుల్ ఖాదిర్, టీబీజీకేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ సురేందర్‌రెడ్డి, డీజీఎం పర్సనల్ అరవింద్ పాల్గొన్నారు. ఆర్కె న్యూటెక్ గనిలో పనిచేసే పదవి విరమణ పొందిన పలువురు కార్మికులను గని మేనేజర్ స్వామి రాజు, ఆర్కే6 గనిలో పదవి విరమణ పొందిన కార్మికులను, ఏజెంట్ ఏవి రెడ్డి, గని మేనేజర్ తిరుపతి, ఉపరితల గనిలో పదవి విరమణ కార్మికులను ప్రాజెక్ట్ ఆఫీసర్ పురుషోత్తమరెడ్డి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

పాఠశాల అదనపు గదులు ప్రారంభం



నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండలంలోని బాబసాగర్, బాలాజి అనుకోడ గ్రామంలో మన ఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా అదనపు గదులను మంగళవారం జిల్లా విద్యశాఖ అధికారి అశోక్‌తో కలసి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కష్ణ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డబ్బుల నాన్నయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు డుబ్బుల వెంకన్న, సహకార సంఘం వైస్ చైర్మన్ తోంప్రే మారుతి, కోఆప్షన్ సభ్యులు నాజిమ్ హుసేన్, చింతలమానేపల్లి రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు భింకరి నారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని బాలాజీ అనుకొండ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ డోకే నందు తండ్రి డోకే గంగారాం అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను నాయకులు పరామర్శించారు.

నట్టల నివారణ మందు పంపిణీ

నవతెలంగాణ-తాండూర్

మండలంలోని రేచిని గ్రామంలో మంగళవారం గొర్రెలమేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. 2100 గొర్రెలకు, 382 మేకలకు నట్టల మందు త్రాగించారు. పశువైద్యాధికారి పీవీ నరసింహారావు చేపట్టిన ఈ కార్యక్రమనికి రేచిని గ్రామ సర్పంచ్ దుర్గా బాయ్, ఉపసర్పంచ్ నరిగే రాజయ్య, ఎంపీటీసీ మొగిలి శంకర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మండల అధ్యక్షులు దత్తు మూర్తి, పశు వైద్య సిబ్బంది మోతి రామ్ రాధిక, సాయి, షిప్ సొసైటీ అధ్యక్షులు ముదిగిరి కొమురయ్య, ఎగ్గే కొమురయ్య పాల్గొన్నారు.



ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల జిల్లా ఇన్‌ఛార్జి కంకణాల దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో సామాన్య శాస్త్ర పరికరాలపై అవగాహన కల్పించారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు మానవుని జీవితంతో సామాన్య శాస్త్రము ఏ విధంగా ముడిపడి ఉందని, సర్ సీవీ రామన్, చింతాడ రామన్న భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుల జీవిత చరిత్రలను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సీహెచ్ రామన్న, ఆర్.రాజేశం, జి.సదానందం, బి.నిమావత్, కె.కృష్ణ, పి.రాజమొగిలి పాల్గొన్నారు.

తాండూర్ : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని తాండూర్ కస్తూర్బా పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్ఓ కవిత సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తమ ఆలోచనలకు రూపకల్పననిస్తూ వివిధ రకాల సైన్స్ వర్కింగ్ మోడల్స్ తయారు చేశారు. దీనిలో భాగంగా విద్యార్థులు రెయిన్ డిటెక్టర్, యాక్సిడెంట్ ప్రివెంట్, పాసికల్ లా, రైన్ వాటర్ హార్వెస్టింగ్, హ్యుమన్ రెస్పిరేటరీ సిస్టం, ఫైర్ సెన్సార్, వాటర్ సైకిల్, క్లైమేట్ చేంజ్, విండ్ విల్, బయోగ్యాస్, వర్కింగ్ ఆఫ్



సోలార్ సిస్టం, 3డి, వాటర్ ప్యూరిఫికేషన్ సెంటర్ మొదలైన మరెన్నో వివిధ రకాల సైన్స్ పరికరాలు విద్యార్థులు తయారు చేశారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

కాగజ్‌నగర్ : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గజ్జిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఎంపీడీఓ పరికిపండ్ల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలవేసి సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీపై అవగాహన పెంచుకోవాలని సైన్స్‌ను నిత్యజీవితంలో ప్రతిక్షణం ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలని, సైన్స్ పట్ల ఇంట్రెస్ట్ కలిగి ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రాజెక్ట్‌ను పరిశీలించి అభినందనలు తెలిపారు. విద్యార్థులకు సైన్స్ డే సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఏటుకూరి శ్రీనివాసరావు, పాక శ్రీనివాస్, వారణాసి మనోజ్ కుమార్, పండరీనాథ్, అన్నపూర్ణ, వనిత, సునీత, ఝూన్సీ, లక్ష్మి పాల్గొన్నారు.

సీహెచ్‌సీ కార్మికుల వేతనాలు చెల్లించాలి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సీహెచ్‌సీ ఆసుపత్రిలో పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ప్రతి నెల 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం రవీందర్, పిడుగు శంకర్‌లతో కలిసి ఆసిఫాబాద్ ఆస్పత్రి సూపరెంటెంట్ స్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనాలు తీసుకుంటూ దుర్భరమైన జీవితాలను గడుపుతూ ఆసుపత్రిలో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు ప్రతినెల వేతనాలు అందకపోవడంతో కుటుంబాలని పోషించుకోలేక అనేక అవస్థలు గురవుతున్నారని అన్నారు. జీతాలు చెల్లించాలని అధికారుల దృష్టికి అనేక సార్లు తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి శానిటేషన్, పేషెంట్ కేర్ సెక్యూరిటీ కార్మికులకు జీతాలు పెంచాలని డిమాండ్‌తో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వం కార్మికుల వేతనాలు పెంచినప్పటికీ, కాంట్రాక్టర్లు జీఓ ప్రకారం వేతనాలు చెల్లించడం లేదని అన్నారు. కార్మికులు శ్రమ దోపిడి గురవుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికులకు ప్రతినెల 5వ తేదీన వేతనాలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న పీఎఫ్ వివరాలు పూర్తిగా తెలియజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.మల్లేష్, ఆసిఫాబాద్ బ్రాంచ్ సహాయ కార్యదర్శి హరీష్, కార్మికులు శ్రీశైలం, మమత, నీల, సువర్ణ, గుణవంతరావు పాల్గొన్నారు.

మేరు కులస్తులు ఐక్యం కావాలి

- ఘనంగా టైలర్స్ డే వేడుకలు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

పట్టణంలోని మేరు సంఘ భవనంలో మంగళవారం టైలర్స్‌డే ఘనంగా నిర్వహించారు. టైలర్స్ డే కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జిల్లా మేరుసంఘం సహాయ కార్యదర్శి మాడిశెట్టి నర్సింగరావు మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన మేరు వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న మేరు కులస్తులకు పింఛను, టైలర్ షాపులకు ఉచిత విద్యుతు అందించాలన్నారు. పట్టణ మేరు యువసేన అధ్యక్షుడు మాడిశెట్టి అశోక్ మాట్లాడుతూ ఆధునిక కుట్టుమిషన్లు, టైలరింగ్ పనిముట్లు మేరు కులస్తులకు ఉచితంగా ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఆదరణ కోసం ఆశగా ఎదురు చూస్తున్నా కష్టాలు, అప్పుల బాధలే మిగులుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. అనేక మంది స్త్రీ, పురుషులు, యువత టైలరింగ్‌నే నమ్ముకుని కుటుంబాలను నెట్టుకొస్తున్నారని అలాంటి వారికి ప్రభుత్వం చేయూత అందించాలన్నారు. టైలర్లకు పింఛన్లు, టైలర్ షాపులకు ఉచిత కరెంట్ అందించాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, వడ్డీలేని రుణాలు అందించాలన్నారు. అర్హులైన వారికి ఇంటి స్థలం, డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ మేరుసంఘం అధ్యక్షుడు సోమ శంకర్, నగునూరి శ్రీనివాస్, మొలుగూరి శ్రీనివాస్, నోముల కృష్ణ పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ : ప్రస్తుతం పెరుగుతున్న రెడీమేడ్ సంస్కృతిలో మేరు కులస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం సమస్యను పరిష్కరించాలంటే అందరు ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందని మేరు సంఘం మండల



అధ్యక్షుడు రాపర్తి కార్తీక్ అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం ఘనంగా టైలర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం విపరీతంగా రెడీమేడ్ సంస్కృతి పెరుగుతుందని దీనివల్ల కుల వృత్తిని నమ్ముకున్న వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి ప్రభుత్వం సబ్సిడీపై రుణాలు మంజూరు చేయడంతో పాటు వినూత్న పరికరాల అందజేయాల్సిన అవసరం ఉందన్నారు. రెడీమేడ్ సంస్కృతిని తట్టుకోవడానికి ప్రభుత్వం తమ కులస్తులకు ప్రత్యేక రాయితీలు ప్రకటించాలని కోరారు. రెడీమేడ్ డిజిటల్ యుగంలో జీవనం సాగిస్తున్న మేరు బంధువులను ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రభుత్వ హాస్టల్స్‌లలో పిల్లలకి దుస్తులు కుట్టే టెండర్స్ మేరు బంధువులకే ఇచ్చి వృత్తినే దైవంగా భావించే మేరు బందులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రశాంత్, సతీష్, మదునయ్య, వెంకటేష్, శంకర్, బాలాజీ, మల్లేష్, శ్రావణ్, దయాసాగర్, విజయ్, నవీన్, రమేష్, రాజేందర్, ప్రణయ్ పాల్గొన్నారు.

ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు ఇస్తాం



నవతెలంగాణ-జన్నారం

ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు పథకం ద్వారా రూ.పది లక్షల ఇస్తామని ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు భూమి పూజ చేశారు. మండలంలోని మొర్రి గుడా, పోన్కల్ గ్రామాలలో, సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం చింతలపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన దాసరి తరుణ్ కుటుంబాన్ని పరామర్శించి రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు. మండల కేంద్రంలోని కళాశాల ఆవరణంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు సీఎం సహాయనిది చెక్కులను పంపిణీ చేశారు. చింతగూడలో మెడికో విద్యార్థి దాసరి హర్ష కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం తిమ్మాపూర్ గ్రామంలో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి, ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ భవనానికి నూతనంగా నిర్మించిన ప్రహరి గోడ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన దళిత బందు పథకం పై దళితులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గత ప్రభుత్వాలు ఎన్నడూ చేయని విధంగా సీఎం కేసీఆర్ దళితుల కోసం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి దళితులను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో, తిమ్మాపూర్ సర్పంచి జాడి గంగాధర్, పొన్కల్ సర్పంచ్ జక్కు భూమేష్, మొర్రిగూడ సర్పంచ్ రాజగోపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీపతి పద్మ బుచ్చన్న, వైస్ ఎంపీపీ సుతారి వినయ్ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థుల సౌకర్యార్థం టోల్ ఫ్రీ నెంబర్ 14416

నవతెలంగాణ-ఆసిఫాబాద్

పరీక్షల భయం దూరం చేయడానికి ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం టోల్ ఫ్రీ 14416 నెంబర్‌ను అందుబాటులోకి తెచ్చినట్టు డీఐఈఓ డా.శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పరీక్షల సందర్భంగా విద్యార్థుల మానసిక సమస్యలు దూరం చేయడానికి ప్రత్యేక టోల్‌ఫ్రీ నెంబర్‌ను రూపొందించినట్లు, విద్యార్థులు ఎదుర్కొనే మానసిక సమస్యలు ఎవరితో చెప్పుకోలేక బాధపడుతుంటారని, వారిలోని బాధను, భయాన్ని దూరం చేయడానికి ప్రభుత్వం చక్కటి మార్గాన్ని సూచిస్తుందని అన్నారు. విద్యార్థులు ఎవరైనా తమ సమస్యలు 144416 నెంబర్‌కు కాల్ చేసి మానసిక కౌన్సిలర్లతో మాట్లాడవచ్చు తమ సమస్యలను దూరం చేసుకోవచ్చని తెలిపారు.

రేపు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో రక్తదానం

నవతెలంగాణ-తాండూర్

మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గురువారం సురభి గోదా క్షేత్ర ఫంక్షన్ హాల్‌లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు మండల రెవెన్యూ అధికారి ఏజాజోద్దీన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. మండలంలోని సర్పంచులకు, ఎంపీటీసీలు నాయకులు అధికారులు, అనధికారులు స్వచ్ఛంద సేవా సంస్థలు యువజన సంఘాలు స్వయం సహాయక బృందాల సభ్యులు తమ వంతు బాధ్యతగా రక్తదానం చేయాలని కోరారు. తాండూర్ మండలం నుంచి300 మంది 'రక్త దాతలను' సమీకరించుటకు ప్రజలంతా కృషి అలన్నారు. దాతలు తమ పేర్లను కార్యాలయంలో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

నెలాఖరులోగా కలెక్టరేట్ నిర్మాణం పూర్తి చేయాలి

- మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్



నవతెలంగాణ-నస్పూర్

మంచిర్యాల సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను మార్చి నెలాకరులోగా పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను ఆర్ అండ్ బీ ఈఈ రాముతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలన్నీ ఒకే చోట అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమీకృత కలెక్టరేట్ భవన సముదాయాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. కలెక్టరేట్‌లో వివిధ శాఖలకు కేటాయించిన కార్యాలయ గదులు, త్రాగునీరు, విద్యుత్ సరఫరా పనులను పరిశీలించారు. కలెక్టరేట్ భవన ఆవరణలో మొక్కలను నాటి సంరక్షించాలని, వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు కూర్చునేందుకు కుర్చీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మిగిలి ఉన్న నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.

పౌరహక్కులపై యువత అవగాహన కలిగుండాలి



నవతెలంగాణ-భీమారం

యువత పౌరహక్కులపై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ వాసంతి పేర్కొన్నారు. మండలంలోని భీమారం గ్రామ పంచాయతీ పరిధిలోని సుంకరిపల్లెలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీఓ శ్రీనివాస్‌తో కలిసి యువతకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ సభ్య సమాజంలో ఎదురయ్యే పరినామాలు, తగు సమస్యల పరిష్కార మార్గాల నివృత్తి చేసుకుని పౌరహక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవచ్చని తెలిపారు. పౌరహక్కును ప్రతీ ఒక్క వ్యక్తి సమాజ శ్రేయస్సును కోరి ఒక హస్త్రంగా వినియోగించుకునే విధంగా రాజ్యాంగం కల్పించిదన్నారు. ప్రతీ ఒక్క వ్యక్తి పౌరహక్కుపై అవగాహన పొంది, అవసరమైనప్పుడు వినియోగించుకునేవిధంగా అవగాహన పొంది ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ సతీష్‌రెడ్డి, ఆర్ఐ జె.అరుణ, ఎస్సీ బాలుర వసతి గృహం వార్డెన్ శ్రీసాయి లచ్చన్న, పంచాయతి సెక్రటరీ శ్రీనివాస్, వార్డ్ మెంబర్ సెగ్యం కిష్టయ్య పాల్గొన్నారు.

మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదగాలి

- అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదగాలని అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. మండల సమైక్య పరిధిలో నడుస్తున్న అంజలి మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న వనరులతో మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదగాలన్నారు. చిరుధాన్యాలపై ప్రజల్లో అవగాహన వచ్చిందని ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులు సిద్ధం చేయాలన్నారు. జొన్న, రాగి లడ్డు తయారీ గురించి, ప్రాసెసింగ్ యూనిట్ ఉపయోగం గురించి సభ్యులతో చర్చించారు. కార్యక్రమంలో సభ్యులు కృష్ణవేణి, సంగీత డీపీఎం రామకృష్ణ, యాదగిరి, అన్నాజీ, ఏపీఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

పదో తరగతి ఇంటర్నల్ మార్కులు ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని అన్ని రకాల యాజమాన్యాలకు చెందిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆయా పాఠశాలలకు చెందిన పదవ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కులను బుధవారం నుంచి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా విద్యాధికారి అశోక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అప్‌లోడ్ చేసిన మార్కులకు సంబంధించిన ప్రింట్ అవుట్ తీసుకొని విద్యార్థుల, ఉపాధ్యాయుల, ప్రధానోపాధ్యాయులతో వెరిఫై చేసిన తర్వాత నిర్ధారించాలని ఒకసారి నిర్ధారించిన తర్వాత మార్పులు చేయడానికి వీలుండదని పేర్కొన్నారు. నిర్ధారించిన మార్కుల జాబితాలను మార్చి 5వ తేదీ లోపు జిల్లా కార్యాలయాల్లో సమర్పించాలని పేర్కొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల జాబితా విడుదల

రామకృష్ణాపూర్ : మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ దరఖాస్తు చేసుకున్న వారికి మంగళవారం మందమర్రి, క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయాల ఆవరణలో జాబితాను ప్రచూరించారు. జాబితాలో అనర్హులుగా గుర్తించిన దరకాస్తూ దారులు అభ్యంతరాలు ఉంటే ఫిబ్రవరి 28వ తేదీ నుండి మార్చి 3 వరకు లిఖిత పూర్వకంగా దరఖాస్తులు అందజేయాలని, ఈ అభ్యంతరాలను జిల్లా స్థాయి అధికారులచే విచారణతో తుది అర్హత జాబితా విడుదల చేస్తామని మున్సిపల్ కమిషనర్లు తెలిపారు.

అదనపు గదులు ప్రారంభం

నవతెలంగాణ - కౌటాల

మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్మించిన అదనపు గదులను మంగళవారం జెడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావుతో కలిసి జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తోందన్నారు. విద్యార్థులు రోజువారీగా పాఠశాలకు వచ్చి అన్ని విషయాలను చక్కగా చేర్చుకొని రాబోయే కాలంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. కార్యక్రమంలో కౌటాల, చింతలమానేపల్లి ఎంపీపీలు బసార్కర్ విశ్వనాథ్, డుబ్బుల నానయ్య, చీపురుశెట్టి శంకర్, తహసీల్దార్ మునావర్ షెరీఫ్, సర్పంచ్ వాజ్జెల మౌనీష్, ఉప సర్పంచ్ పసునూరి తిరుపతి, బీఆర్ఎస్ మండల యువజన సంఘం అధ్యక్షుడు తాళ్లపెల్లి రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

వేతన సవరణ చేపట్టకుంటే ఆందోళన ఉధృతం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

విద్యుత్ ఉద్యోగుల వేతన సవరణ చేపట్టని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కో కన్వీనర్ ఎమ్మాజి సతీష్ స్పష్టం చేశారు. వేతన సవరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న విషయం తెల్సిందే. మంగళవారం స్థానిక ట్రాన్స్‌కో డీఈ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మాజి సతీష్ మాట్లాడుతూ వేతన సవరణ గడువు ముగిసి 11 నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు యాజమాన్యం వేతన సవరణ చేపట్టకుండా మొండిగా వ్యవహరిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ రాజశేఖర్, ఎడీఈలు శ్రీనివాస్, రాజేశ్వర్, ఎఈ సంతోష్‌తో పాటు ఉద్యోగులు శ్రీనివాస్, రామకృష్ణ, తిరుపతి, శ్రీరాములు, స్వామి, విశ్వనాథ్, సుధారాణి, శంకర్, రమేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

నవతెలంగాణ - బెజ్జూర్



అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ రోజారమణి అన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మండలాభివృద్ధికి అందరు సహకరించాలని కోరారు. మండలంలోని సోమిని గ్రామంలో మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కృష్ణపెల్లి ఎంపీటీసీ ఆత్రం సాయి డిమాండ్ చేశారు. నీటి సమస్య ఉన్నప్పటికీ నిధులు లేని కారణంగా మరమ్మత్తులు చేపట్టలేకపోతున్నామని ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ సిద్ధిక్, ఏఈ అభిలాష్ పేర్కొన్నారు. నిధులు మంజూరైన వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ముంజంపల్లి, కుకుడ గ్రామాల్లో ఆర్ అండ్ బీ అధికారులు రోడ్డు తవ్వి వేశారని, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని 14 శ్మశాన వాటికలకు బోర్‌వెల్ మంజూరైనట్టు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం అప్డేట్ అయిందని డాక్టర్ సుంకన్న తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తుందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాముకాటుకు పీహెచ్‌సీలో మందు అందుబాటులో ఉందన్నారు. ఆరు అంగన్‌వాడీ కేంద్రాల్లో విలేజ్ ఫుడ్ పథకం కింద గర్భిణులకు, బాలింతలకు బరువు తక్కువగా ఉన్న వారికి ప్రతి మంగళవారం, శుక్రవారం భోజన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్టు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కరుణ తెలిపారు. మండలానికి నాలుగు మోడల్ అంగన్‌వాడీ కేంద్రాలు మంజూరైనట్టు తెలిపారు. ఆయిల్‌ఫామ్ పంటలపై రైతులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వ్యవసాయ అధికారి రాజుల నాయుడు కోరారు. ఆయిల్‌ఫామ్ పంట కోసం డ్రిప్ ఇరిగేషన్ 90 శాతం సబ్సిడీ ఉందన్నారు. ఎకరాకు 57 మొక్కలు నాటుకోవచ్చని రాయితీ కింద ఒక్కొక్క మొక్కకు కేవలం రూ.20 మాత్రమే రైతులు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం సంక్షేమం కోసం రైతుబంధు, రైతుబీమా పథకాలు ఉన్నాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పుష్పలత, ఎంపీడీఓ మాధవి, ఎంపీఓ రమేష్‌రెడ్డి, సూపరింటెండెంట్ దుర్గం తోటాజీ, పీఏసీఎస్ చైర్మన్ కురిసింగ ఓం ప్రకాష్, ఏపీఓ చంద్రయ్య, నీటి పారుదల శాఖ డీఈఈ అజయ్‌కుమార్, ఏఓ రాజుల నాయుడు, సూపర్‌వైజర్ కరుణ, ఏఈఈలు మాక్బుల్ హుస్సేన్, అభిలాశ్, సబ్ ఇంజనీర్ అజయ్, ఆర్‌టీసీ కంట్రోలర్ లక్ష్మణ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతాం

- ఆదిలాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య కార్యక్రమాలను ఉదయం పూట పర్యవేక్షిస్తూ మున్సిపల్ యంత్రాంగానికి తగు ఆదేశాలు జారీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిఎస్. అన్నారు. మంగళవారం పట్టణంలోని వార్డ్ నెంబర్ 3, 34, 35, 37 వార్డులలో కాలినడకన తిరుగుతూ పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. పట్టణంలో సుందరీకరణ, పట్టణ ప్రగతి పనులు చేపడుతున్న దృష్ట్యా రోడ్లు, మురికి కాలువలలో చెత్తను, ప్లాస్టిక్‌ను వేయకుండా ఉండాలని, ఇంటింటి చెత్త సేకరణకు ప్రతి రోజు ఇంటి ముందు నుండే మున్సిపల్ వాహనాలు వస్తున్నాయని తెలిపారు. ఇంట్లోని తడి, పొడి చెత్తను విడివిడిగా వాహనాల్లో వేయాలన్నారు. పట్టణ ప్రగతికి, సుందరీకరణకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రోడ్లు, మురికి కాలువలపై చెత్త వేసే వారి నుండి అపరాధ రుసుము వసూలు చేస్తామని తెలిపారు. కొత్తగా ఇండ్ల నిర్మాణం చేపట్టే వారు నిర్మాణ పనులకు సంబంధించిన మెటీరియల్ రోడ్లపై వేసినట్లయితే వారి నుండి సంజాయిషీ కోరడంతో పాటు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది తమకు కేటాయించిన వార్డులలో ప్రతి రోజు చెత్తను తొలగిస్తూ, రోడ్లపై ఉన్న ఇసుకను రోడ్డు కనబడే విధంగా తొలగించాలని తెలిపారు. మురికి కాలువలలోని చెత్తను ఏరోజుకారోజు తీసేయాలన్నారు. ఆయా వార్డుల జవానులు వార్డులోని ప్రజలకు చెత్తను రోడ్లపై, మురికి కాలువలో వేయకుండా అవగాహన కల్పించాలన్నారు. జవాన్‌ల పర్యవేక్షణ ప్రతి రోజు ఉండాలని, తాను ఆకస్మికంగా వార్డులలో పర్యటిస్తానని పేర్కొన్నారు. వార్డులలో చెత్త చెదారం ఉన్నట్లయితే ఆయా జవాన్‌లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వార్డులలో ఎక్కువ చెత్త ఉన్న కారణంగా ప్రత్యేక షెడ్యూల్‌ను తయారు చేసి ఎక్కువ మంది కార్మికులను ఉపయోగించి తొలగించాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. వార్డులలో సంచరించే పందులను ఊరుబయట ఉండేవిధంగా పందుల పెంపకందారులకు తెలియజేసి చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ శైలజ, సానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేందర్, మున్సిపల్ సానిటరీ సిబ్బంది, వార్డ్ కౌన్సిలర్‌లు ఉన్నారు.

ఆర్‌ఎంపీల సేవలు అభినందనీయం

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్



కరోనా సమయంలో ఆర్‌ఎంపీలు చేసిన సేవలు అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక తనీషా గార్డెన్‌లో ఆర్‌ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌ఎంపీ, పీఎంపీలుగా రాణిస్తూ ఉత్తమ సేవలందిస్తున్న పలువురిని అభినందించారు. ఆర్‌ఎంపీల సమస్యలను పరిష్కరించి, వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అందిస్తామని అన్నారు. పట్టణంలోని స్లం ఏరియాలతో పాటు గ్రామీణ ప్రాంతాలలో ఆర్‌ఎంపీల సేవలు కీలకమని అన్నారు. పచ్చదనం, పరిశుభ్రత, వంట విషయాలపై ఆర్‌ఎంపీలు గ్రామాలలో ప్రజలకు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ, స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. ప్రజలకు వైద్యాన్ని మరింత అందుబాటులోకి తీసుకువచ్చేందుకు బస్తీ దవఖానాలను, అత్యాధునిక వైద్య పరికరాలను రిమ్స్‌లో ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె.బీముడు, ప్రధాన కార్యదర్శి ఎస్.నర్సిములు సభ్యులు సీఎస్ రాజలింగం, కే.సుధాకర్, జి.కిరణ్ కుమార్, బి.దేవిదాస్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అజయ్, డాక్టర్ లక్ష్మణ్, కౌన్సిలర్ వెంకన్న పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కాగజ్‌నగర్

జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను మంగళవారం కాగజ్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల (పెట్రోల్‌పంపు)లో విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ముందుగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ ఎగ్జిబిషన్‌ను జిల్లా సైన్స్ అధికారి కటకం మధూకర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీసేందుకు ఈ ఎగ్జిబిషన్ దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, సైన్స్ ఉపాధ్యాయులు మామిడాల తిరుపతయ్య, కేశవ్, రోజారమణి ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...

కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కూడా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డి లక్ష్మీనరసింహం మాట్లాడుతూ సీవీ రామన్ ప్రయోగాలు నూతన ఆవిష్కరణలకు నాంది పలికాయని అన్నారు. క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రాజు, అధ్యాపకులు డి జనార్ధన్, టి దత్తాత్రేయ, దేవేందర్, శారద, కృష్ణవేణి, రోజ్‌మేరీ పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి సైన్స్ దినోత్సవం ప్రాముఖ్యతను, రామన్ ఎఫెక్టును విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భానుప్రకాష్ వివరించారు. జాతీయ సైన్స్ దినోత్సవంలో భాగంగా పాఠశాలలో 20 సైన్స్ ప్రాజెక్టులను విద్యార్థులు తయారుచేసి ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి, నాగేష్, శ్రీధర్, సుజాత, రమాదేవి, భారతి, కళావతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సారంగాపూర్ : మండల కేంద్రంలోని వివేకానంద ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల స్థాయిలో వైజ్ఞానిక సైన్స్ ప్రదర్శన నిర్వహించారు. అన్ని తరగతుల విద్యార్థులు వారి స్థాయిలో అనేక సైన్స్ మోడల్స్ తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్నాకర్, కరస్పాండెంట్ రమణరావు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే వినూత్నమైన ఆలోచనతో ఉపాధ్యాయుల సలహాతో నూతన సాంకేతిక పరిజ్ఞానం తగ్గట్టుగా ప్రయోగాలు చేయాలని కోరారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

జైనూర్ : ప్రభుత్వ జూనియర్ కళాశాల, కేజీబీవీతో పాటు మండలంలోని పలు ఆశ్రమ పాఠశాలల్లో ఘనంగా సైన్స్ డే నిర్వహించారు. జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీదేవి, కేజీబీవీ ఎస్ఓ వందన ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. పలువురు ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT ADILABAD
ARB No. 126 / 2022.

Between:-
M/s. Saradhi chit funds Pvt. Ltd., Branch: Mancherial. .... DISPUTANT
Nagaraju Bethiganthi & 3 Others .... OPPONENTS

OP.NO. 1 Nagaraju Bethiganthi, S/o. Odhe Goud Bethiganthi, Age: 37 Years, R/o. H.No. 1-90/1, Thallagurijala, Bellampally, Bellampally.

NOTICE

WHEREAS the Disputant M/s. Saradhi chit funds Pvt, Ltd. Company, in the above dispute has instituted the above dispute for recovery of money of **Rs.3,21,768/-** and the same is posted for your appearance in the above said Tribunal on **25/03/2023** at 11:00 A.M If you failed to attend the said Tribunal on the said date the matter will be heard and decided ex-parte.

// By Order of the Deputy Registrar of Chits, Adilabad //
Place: Adilabad.
M/s. Saradhi chit funds Pvt, Ltd., Branch: Mancherial.
Rep by its: Foreman.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT ADILABAD
ARB No. 108 / 2022.

Between:-
M/s. Saradhi chit funds Pvt. Ltd., Branch: Mancherial. ... DISPUTANT
Najiya Mohammad & 3 Others .....OPPONENTS

OP.NO. 1 Najiya Mohammad W/o. Gouse Mohammad, Age: 29 Years, R/o. H.No.21-53, 21st Ward, Angadi Bazar, Vill: Mandamarri, Mdl: Mandamarri, Dist:Mancherial.
OP.NO. 2 Gouse Mohammad, S/o. Rafeed Mohammad, Age: 38 Years, Occ: Owner Driver Of Goods Transport, R/o. H.No.21-53, 21st Ward, Angadi Bazar, Vill: Mandamarri, Mdl: Mandamarri, Dist: Mancherial.
OP.NO. 3 Satyanarayana Teppa, S/o. Odelu Teppa, AGE: 46 Years, Occ: SCCL Employee, Sampling Mazdoor, Area: Bellampalli. R/o: H.No: 22-2-106/2, Subhash Nagar, Vill:Bellampalli, Mdl: Bellampalli, Dist: Mancherial.
OP.NO. 5 Devaraju Pulipaka S/o. Posham pulipaka Age: 45 Years, Occ: SCCL Employee, General Mazdoor, Shanthikhani Incline, Area: Bellampally. R/o. Q.No.D-7, Subhash Nagar, Vill: Bellampally, Mdl: Bellampally, Dist: Mancherial.

NOTICE

WHEREAS the Disputant M/s. Saradhi chit funds Pvt, Ltd. Company, in the above dispute has instituted the above dispute for recovery of money of **Rs.2,70,200/-** and the same is posted for your appearance in the above said Tribunal on **25/03/2023** at 11:00 A.M If you failed to attend the said Tribunal on the said date the matter will be heard and decided ex-parte.

// By Order of the Deputy Registrar of Chits, Adilabad //
Place: Adilabad.
M/s. Saradhi chit funds Pvt, Ltd., Branch: Mancherial.
Rep by its: Foreman.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT ADILABAD
ARB No. 121 / 2022.

Between:-
M/s. Saradhi chit funds Pvt. Ltd., Branch: Mancherial. ..... DISPUTANT
Sampath Galipelly & 3 Others .....OPPONENTS

OP.NO. 3 Ravikumar Gandla, D/o Rayamallu Gandla, Age: 32 Years, R/0: Q.No: SD-983, Hanuman Nagar Vill: Ramakrishnapur, Mdl: Mandamarri, Dist: Mancherial.
OP.NO. 4 Ramesh Buriki S/o. Laxmi Rajam Buriki, Age: 37 Years, Occ: General Mazdoor Area: RG-I, R/o: Q.No. T1-134, VILL: 8 Incline Colony Godavarikhani, Mdl:Kamanpur, Dist: Peddapally.

NOTICE

WHEREAS the Disputant M/s. Saradhi chit funds Pvt, Ltd. Company, in the above dispute has instituted the above dispute for recovery of money of **Rs.81,970/-** and the same is posted for your appearance in the above said Tribunal on **25/03/2023** at 11:00 A.M If you failed to attend the said Tribunal on the said date the matter will be heard and decided ex-parte.

// By Order of the Deputy Registrar of Chits, Adilabad //
Place: Adilabad.
M/s. Saradhi chit funds Pvt, Ltd., Branch: Mancherial.
Rep by its: Foreman.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT ADILABAD
ARB No. 102 / 2022.

Between:-
M/s. Saradhi chit funds Pvt. Ltd., Branch: Mancherial. ..... DISPUTANT
Krishakanth Nomula & 3 Others .....OPPONENTS

OP.NO. 1 Krishnakanth Nomula S/o. Srikanth Nomula, Age: 27 Years, Occ: Business Manager, R/o H.No.67-479,1st Zone Mandamarri.
OP.NO. 3 Pentababu Singampalli, S/o. Singampalli Lachi Babu, Age: 53 Years, Occ: Sweeper, Organisation: SCC LTD. Q.No. 69-B, Shirke D-355, Pranahitha Colony, Mandamarri.

NOTICE

WHEREAS the Disputant M/s. Saradhi chit funds Pvt, Ltd. Company, in the above dispute has instituted the above dispute for recovery of money of **Rs.90,379/-** and the same is posted for your appearance in the above said Tribunal on **25/03/2023** at 11:00 A.M If you failed to attend the said Tribunal on the said date the matter will be heard and decided ex-parte.

// By Order of the Deputy Registrar of Chits, Adilabad //
Place: Adilabad.
M/s. Saradhi chit funds Pvt, Ltd., Branch: Mancherial.
Rep by its: Foreman.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT ADILABAD
ARB No. 103 / 2022.

Between:-
M/s. Saradhi chit funds Pvt. Ltd., Branch: Mancherial. ... DISPUTANT
Santosh Thaduri & 2 Others .....OPPONENTS

OP.NO. 1 Santhosh Thaduri, S/o. Bapu Thaduri, Age: 32 Years, R/0. H.No.1-173, Komatiwada Vill- Mailaram, Mandal- Nennel, Mancherial.
OP.NO. 2 Sudhakar Anumula, S/o. Anumula Mallaiah, Age: 36 Years, R/o. Q.No.D-38 B, Station Road Colony, Bellampally.

NOTICE

WHEREAS the Disputant M/s. Saradhi chit funds Pvt, Ltd. Company, in the above dispute has instituted the above dispute for recovery of money of **Rs.1,82,405/-** and the same is posted for your appearance in the above said Tribunal on **25/03/2023** at 11:00 A.M If you failed to attend the said Tribunal on the said date the matter will be heard and decided ex-parte.

// By Order of the Deputy Registrar of Chits, Adilabad //
Place: Adilabad.
M/s. Saradhi chit funds Pvt, Ltd., Branch: Mancherial.
Rep by its: Foreman.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT ADILABAD
ARB No. 101 / 2022.

Between:-
M/s. Saradhi chit funds Pvt. Ltd., Branch: Mancherial. ... DISPUTANT
Venkatesh Sarigomula & 2 Others .....OPPONENTS

OP.NO. 1 Venkatesh Sarigomula S/o.Saraiah, Age: 30 Years, R/o: H.No:85- 87, Subhash Nagar, RK-1A, Vill:Ramakrishnapur, Mdl: Mandamarri, Dist: Mancherial.
OP.NO. 3 venkateshwarrao seelam, s/o narasimha murthy, age: 54 years, R/o: H.No: 20-258, Near Ramalayam, A Zone, Vill: Ramakrishnapur, Mdl: Mandamarri, Dist: Mancherial.

NOTICE

WHEREAS the Disputant M/s. Saradhi chit funds Pvt, Ltd. Company, in the above dispute has instituted the above dispute for recovery of money of **Rs.33,575/-** and the same is posted for your appearance in the above said Tribunal on **25/03/2023** at 11:00 A.M If you failed to attend the said Tribunal on the said date the matter will be heard and decided ex-parte.

// By Order of the Deputy Registrar of Chits, Adilabad //
Place: Adilabad.
M/s. Saradhi chit funds Pvt, Ltd., Branch: Mancherial.
Rep by its: Foreman.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT ADILABAD
ARB No. 124 / 2022.

Between:-
M/s. Saradhi chit funds Pvt. Ltd., Branch: Mancherial. ... DISPUTANT
Malleshwari Chindam & 3 Others .....OPPONENTS

OP.NO. 1 Malleshwari Chindam W/o. Shankar Chindam, Age: 32 Years,.Occ: Contract Lecturer. R/o: H.No: 1-124/20, Amma Garden, Vill: Thimmapur, Mdl: Mandamarri, Dist: Mancherial.
OP.NO. 4 Shankar Gajula, S/o Balaiah Gujula, Age: 47 Years, Occ: S G TR/o: H.No: 23-13/5, Sri Sri Nagar, Near Church, Vill: Mancherial Mdl: Mancherial, Dist: Mancherial.

NOTICE

WHEREAS the Disputant M/s. Saradhi chit funds Pvt, Ltd. Company, in the above dispute has instituted the above dispute for recovery of money of **Rs.3,27,000/-** and the same is posted for your appearance in the above said Tribunal on **25/03/2023** at 11:00 A.M If you failed to attend the said Tribunal on the said date the matter will be heard and decided ex-parte.

// By Order of the Deputy Registrar of Chits, Adilabad //
Place: Adilabad.
M/s. Saradhi chit funds Pvt, Ltd., Branch: Mancherial.
Rep by its: Foreman.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT ADILABAD
ARB No.125/2022.

Between:-
M/s. Saradhi chit funds Pvt. Ltd., Branch: Mancherial. ... DISPUTANT
Manohar Goud Dasari & 3 Others .....OPPONENTS

OP.NO. 1 Manohar Goud Dasari S/o. Rama Goud, Age: 46 Years,. Occ: Agriculture Work R/o. H.No: 5-47-1, Chinthala Wada, Vill: Thandur, Mdl: Bellampalli, Dist: Mancherial.
OP.NO. 3 Jayapal Dodiala, S/o Joseph, Age: 54 Years, Occ: Physical Education Teacher, ZPSS, Naspur, Mancherial. R/o. H.No: 12-363, Near: Ravindra Hospital, Gouthami Nagar Vill: Mancherial, Mdl: Manchrial, Dist: Mancherial.

NOTICE

WHEREAS the Disputant M/s. Saradhi chit funds Pvt, Ltd. Company, in the above dispute has instituted the above dispute for recovery of money of **Rs.3,74,827/-** and the same is posted for your appearance in the above said Tribunal on **25/03/2023** at 11:00 A.M If you failed to attend the said Tribunal on the said date the matter will be heard and decided ex-parte.

// By Order of the Deputy Registrar of Chits, Adilabad //
Place: Adilabad.
M/s. Saradhi chit funds Pvt, Ltd., Branch: Mancherial.
Rep by its: Foreman.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT ADILABAD
ARB No. 104 / 2022.

Between:-
M/s. Saradhi chit funds Pvt. Ltd., Branch: Mancherial. ... DISPUTANT
Sai Krishna Sanakonda & 4 Others .....OPPONENTS

OP.NO. 1 Sai Krishna Sanakonda S/o. Shankaraiah, Age: 23 Years,. R/o. H.No. 9-72/3, Vidya Nagar, Vill: CCC-Naspur, Mandal: Naspur Dist: Mancherial.
OP.NO. 2 Rajender Thogari, S/o. Rayalingu, Age: 27 Years, R/o. H.No. 9- 56, Vidya Nagar, Vill: Ccc-Naspur, Mandal: Naspur, Dist: Mancherial.
OP.NO. 3 Srinivas Narmeta S/o. Mallaiah, Age: 41 Years, R/o. Q.No. 692, (Opp): Venkateshwara Temple, Godavari Colony, Vill: Naspur, Mandal: Naspur, Dist: Mancherial.

NOTICE

WHEREAS the Disputant M/s. Saradhi chit funds Pvt, Ltd. Company, in the above dispute has instituted the above dispute for recovery of money of **Rs.1,45,182/-** and the same is posted for your appearance in the above said Tribunal on **25/03/2023** at 11:00 A.M If you failed to attend the said Tribunal on the said date the matter will be heard and decided ex-parte.

// By Order of the Deputy Registrar of Chits, Adilabad //
Place: Adilabad.
M/s. Saradhi chit funds Pvt, Ltd., Branch: Mancherial.
Rep by its: Foreman.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT ADILABAD
ARB No.129 / 2022.

Between:-
M/s. Saradhi chit funds Pvt. Ltd., Branch: Mancherial. ... DISPUTANT
Bhoomaiah Madaka & 3 Others .....OPPONENTS

OP.NO. 1 Bhoomaiah Madaka, S/o.Poshaiah Madaka, Age: 41 Years, R/O.H.No.2-44, Arepally, Mdl: Jaipur, Dist: Mancherial.
OP.NO. 2 Rajaiah Rajanala, S/o. Rajanala Ramulu, Age: 42 Years, Occ: VRO, R/O. H.No.7-89, New Busstand Area, Chennur, Chennur.
OP.NO. 4 Rayamallu Kummari, S/o. Kummari Poshamallu, Age: 52 Years, Occ: Surface Carpenter, Organisation: scc Ltd, R/o. Q.No.D-167, Srirampur Colony, Srirampur, Mancherial.

NOTICE

WHEREAS the Disputant M/s. Saradhi chit funds Pvt, Ltd. Company, in the above dispute has instituted the above dispute for recovery of money of **Rs.75,728/-** and the same is posted for your appearance in the above said Tribunal on **25/03/2023** at 11:00 A.M If you failed to attend the said Tribunal on the said date the matter will be heard and decided ex-parte.

// By Order of the Deputy Registrar of Chits, Adilabad //
Place: Adilabad.
M/s. Saradhi chit funds Pvt, Ltd., Branch: Mancherial.
Rep by its: Foreman.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT ADILABAD
ARB No. 107 / 2022.

Between:-
M/s. Saradhi chit funds Pvt. Ltd., Branch: Mancherial. ..... DISPUTANT
Amran Mohammad & 3 Others .....OPPONENTS

OP.NO.1 Amran Mohammad, S/o. Afzal Mohammad, Age: 31 Years, R/o. H.No.14-4-27, Bellampally Basthi, Bellampally, Mancherial.
OP.NO.2 Praveen Kumar Cenigarapu, S/o. Cenigarapu Butcham, Age: 31 Years, Occ: Track Mntr III, Organisation: Railway Dept, H.No.226/3, Railway Colony, Bellampally, Mancherial.

NOTICE

WHEREAS the Disputant M/s. Saradhi chit funds Pvt, Ltd. Company, in the above dispute has instituted the above dispute for recovery of money of **Rs.2,35,101/-** and the same is posted for your appearance in the above said Tribunal on **25/03/2023** at 11:00 A.M If you failed to attend the said Tribunal on the said date the matter will be heard and decided ex-parte.

// By Order of the Deputy Registrar of Chits, Adilabad //
Place: Adilabad.
M/s. Saradhi chit funds Pvt, Ltd., Branch: Mancherial.
Rep by its: Foreman.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT ADILABAD
ARB No. 106 / 2022.

Between:-
M/s. Saradhi chit funds Pvt. Ltd., Branch: Mancherial. ... DISPUTANT
Anil Kumar Chindam & 3 Others .....OPPONENTS

OP.NO. 1 Anil Kumar Chindam S/o. Rajamallu Chindam, Age: 34 Years,. Occ: Private Driver, R/o: H.No: 20-600/9, Garimella, Vill: Mancherial, Mdl: Mancherial, Dist: Mancherial.
OP.NO. 2 Ramulu Nunavath, S/o. Valia Nunavath, Age: 48 Years, Occ: SCCL Employee, Supportman, IK-1A, Area: Srirampur. R/o. Q.NO: 471, 1ST Zone, Near- Katikadukanam, Vill: Mandamarri, Mdl: Mandamarri, Dist: Mancherial.
OP.NO. 4 Ravi Kothapalli S/o. Posham Kothapalli, Age: 38 Years, Occ: SCCL Employee, Supportman, KK-5 Incline, Area: Bellampally. R/0: Q.No:12-G, Pranahitha Colony, Vill: Mandamarri, Mdl: Mandamarri, Dist: Mancherial.

NOTICE

WHEREAS the Disputant M/s. Saradhi chit funds Pvt, Ltd. Company, in the above dispute has instituted the above dispute for recovery of money of **Rs.4,53,706/-** and the same is posted for your appearance in the above said Tribunal on **25/03/2023** at 11:00 A.M If you failed to attend the said Tribunal on the said date the matter will be heard and decided ex-parte.

// By Order of the Deputy Registrar of Chits, Adilabad //
Place: Adilabad.
M/s. Saradhi chit funds Pvt, Ltd., Branch: Mancherial.
Rep by its: Foreman.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT ADILABAD
ARB No. 119/2022.

Between:-
M/s. Saradhi chit funds Pvt. Ltd., Branch: Mancherial. .... DISPUTANT
Salman Mhammad & 1 Others .....OPPONENTS

OP.NO. 2 Srujan Kumar Kannam, S/o. Laxmi Rajam Kannam, Age: 30 Years, R/o. H.NO: 6-4-106, Hanuman Basthi, Vill: Bellampally, Mdl: Bellampally, Dist: Mancherial.

NOTICE

WHEREAS the Disputant M/s. Saradhi chit funds Pvt, Ltd. Company, in the above dispute has instituted the above dispute for recovery of money of **Rs.48,825/-** and the same is posted for your appearance in the above said Tribunal on **25/03/2023** at 11:00 A.M If you failed to attend the said Tribunal on the said date the matter will be heard and decided ex-parte.

// By Order of the Deputy Registrar of Chits, Adilabad //
Place: Adilabad.
M/s. Saradhi chit funds Pvt, Ltd., Branch: Mancherial.
Rep by its: Foreman.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT ADILABAD
ARB No. 115 / 2022.

Between:-
M/s. Saradhi chit funds Pvt. Ltd., Branch: Mancherial. .... DISPUTANT
Sathish Paravelli & 3 Others .....OPPONENTS

OP.NO. 1 Sathish Paravelli, S/o. Shankaraiah Paravelli, Age: 25 Years, Proprietor Of Satish Finance, R/o. H.No 14-165, Mangali Bazar, Chennur, Chennur.
OP.NO. 2 Narayan Devolla, S/o. Devolla Pothana, Age: 54 Years, Occ: Language Pandit Gr II, R/o. H.NO.2, Vill: Akkepally, Chennur Mandal, Chennur.
OP.NO.4 Kaleb Benher Kumar Marelli, S/o. Marelli Sudershanam, Age: 53 Years, Occ: General Mazdoor, R/o.H.No. 17-1-20, Rajiv Nagar, Ramakrishnapur, Mancherial.

NOTICE

WHEREAS the Disputant M/s. Saradhi chit funds Pvt, Ltd. Company, in the above dispute has instituted the above dispute for recovery of money of **Rs.2,40,382/-** and the same is posted for your appearance in the above said Tribunal on **25/03/2023** at 11:00 A.M If you failed to attend the said Tribunal on the said date the matter will be heard and decided ex-parte.

// By Order of the Deputy Registrar of Chits, Adilabad //
Place: Adilabad.
M/s. Saradhi chit funds Pvt, Ltd., Branch: Mancherial.
Rep by its: Foreman.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT ADILABAD
ARB No. 131 / 2022.

Between:-
M/s. Saradhi chit funds Pvt. Ltd., Branch: Mancherial. .... DISPUTANT
Ravinder Bura & 3 Others .... OPPONENTS

OP.NO. 4 Beeraiah Soora, S/o. Soora Sailu, Age: 35 Years, R/o.H.No. 1- 76, Ramarao Pet, Mdl: Jaipur, Dist: Mancherial.

NOTICE

WHEREAS the Disputant M/s. Saradhi chit funds Pvt, Ltd. Company, in the above dispute has instituted the above dispute for recovery of money of **Rs.71,248/-** and the same is posted for your appearance in the above said Tribunal on **25/03/2023** at 11:00 A.M If you failed to attend the said Tribunal on the said date the matter will be heard and decided ex-parte.

// By Order of the Deputy Registrar of Chits, Adilabad //
Place: Adilabad.
M/s. Saradhi chit funds Pvt, Ltd., Branch: Mancherial.
Rep by its: Foreman.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT ADILABAD
ARB No. 123 / 2022.

Between:-
M/s. Saradhi chit funds Pvt. Ltd., Branch: Mancherial. .... DISPUTANT
Malleshwari Chindam & 3 Others .... OPPONENTS

OP.NO. 1 Malleshwari Chindam W/o. Shankar Chindam, Age: 32 Years,. Occ: Contract Lecturer. R/o. H.No: 1-124/20, Amma Garden, Vill: Thimmapur, Mdl: Mandamarri, Dist: Mancherial.
OP.NO. 2 Laxman Kanukuntla, S/o. Lingaiah Kanukuntla, Age: 50 Years, Occ: Lecturer In English, R/o. H.No: 25-3, Angadi Bazar Vill:Mandamarri, Mdl: Mandamarri, Dist: Mancherial.
OP.NO. 3 Shankar Gajula, S/o Balaiah Gujula, Age: 47 Years, Occ: SG T, R/o: H.No: 23-13/5, Sri Sri Nagar, Vill: Mancherial Mdl: Mancherial, Dist: Mancherial.

NOTICE

WHEREAS the Disputant M/s. Saradhi chit funds Pvt, Ltd. Company, in the above dispute has instituted the above dispute for recovery of money of **Rs.2,54,633/-** and the same is posted for your appearance in the above said Tribunal on **25/03/2023** at 11:00 A.M If you failed to attend the said Tribunal on the said date the matter will be heard and decided ex-parte.

// By Order of the Deputy Registrar of Chits, Adilabad //
Place: Adilabad.
M/s. Saradhi chit funds Pvt, Ltd., Branch: Mancherial.
Rep by its: Foreman.

పోరుబాట మహాసభ పోస్టర్లు ఆవిష్కరణ

నవతెలంగాణ-రామకృష్ణాపూర్



మార్చి 5వ తేదీన బెల్లంపల్లి పట్టణంలోని రెండవ గ్రౌండ్‌లో నిర్వహించనున్న పోరుబాట ఊరుమనదిరా మహాసభ పోస్టర్లను మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పాల్గొని మాట్లాడారు. కవి, రచయిత గూడ అంజన్న యాదిలో సీపీఐ ప్రజా సంఘం తెలంగాణ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ, ఊరు మనదిరా వాడ మనదిరా అనే పోరుబాట నీరాజనం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ బహిరంగ సభకు సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, యుద్ధ నౌక గద్దర్, కళాకారులు మిట్టపల్లి సురేందర్, వందేమాతరం శ్రీనివాస్, విప్లవాత్మక చిత్రాల హీరో ఆర్.నారాయణమూర్తి, రాంబాబు, తెలు విజయ, జయరాజ్, కోదండ రామ్, మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని తెలిపారు. పాట ప్రజల్లో బ్రతికే వుంది అని, పాటలతో నాలుగు కోట్ల ప్రజలను ఏకం చేసి తెలంగాణా సాధించడం జరిగిందని, అలాంటి కళాకారుడు గూడ అంజన్న మరణం తీరని లోటని, కళాకారుడు అంజన్న యాదిలో జరిగే బహిరంగ సభలో తెలంగాణలో జరుగుతున్న వివక్ష, అణిచివేతపై వివరిస్తారని, తెలిపారు. ఈ కార్యక్రమానికి మేధావులు, కవులు, కళాకారులు, రచయితలు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి మిట్టపెల్లి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు మిట్టపెల్లి పౌలు, నక్క వెంకటస్వామి, వనం సత్యనారాయణ, కాదండీ సాంబయ్య, సీపీఐ నాయకులు ఎగుడా మొండి, పోతర్ల రాములు, మరాపెళ్ళి రవి మామిడాల సత్యం పాల్గొన్నారు.

ముగిసిన లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ

నవతెలంగాణ-తాండూర్

మైనార్టీ రుణాల మంజూరు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ మంగళవారం ముగిసింది. ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ప్రభుదాస్, యూనియన్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ సుమేత్ ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్లు సమిష్టిగా నిర్వహించిన ఇంటర్వ్యూలకు మండలంలోని 134 మంది అభ్యర్థులు హాజరయ్యారు. మొత్తం 172 మంది రుణాల కోసం దరఖాస్తు చేసుకోగా 38 మంది గైరాజ యినట్లు జూనియర్ అసిస్టెంట్ గిరి తెలిపారు. ఎంపిక చేయబడిన లబ్ధిదారుల వివరాలను త్వరలో ప్రకటిస్తామని ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

శేష జీవితం సంతోషంగా గడపండి

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

కార్మికులు తమ శేష జీవితాన్ని సంతోషంగా గడపాలని, వారు అందిచిన సేవలను ఆర్‌కే-1ఏ గని మేనేజర్ శ్రీధర్ రావు కొనియాడారు. మంగళవారం పదవీ విరమణ పొందిన కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గని సేఫ్టీ ఆఫీసర్ బి.జయంత్ కుమార్ వెంటిలేషన్ ఆఫీసర్ ఏం.వెంకటేష్, పిట్ ఇంజనీర్ ఏం.సతీష్, సర్వేయర్ నజీరుద్దిన్, ఏఐటీయూసీ, టీబీజీకేఎస్ పిట్ కార్యదర్శులు సురమల్ల వినయ్ కుమార్, బిక్షపతి, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ గోవిందుల రమేష్ పాల్గొన్నారు.

రైతు క్షేమమే ధ్యేయం

నవతెలంగాణ-లక్ష్మణచాంద

రైతు క్షేమమే తమ ధ్యేయమని ఎంపీపీ అడ్వాల పద్మ రమేష్ అన్నారు. మండల కేంద్రంలో ఇటీవల మరణించిన రైతు మరుపాక ప్రసాద్ రైతు కుటుంబానికి రైతు భీమా గురించి మంగళవారం పత్రాలు పరిశీలన చేశారు. త్వరలో రైతు భీమా సాయం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్, ఏఓ ప్రవీణ్ పాల్గొన్నారు.

సైనిక్ స్కూల్‌కు ఎంపిక

నార్నూర్ : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బి మన్విష్‌కు కోరుకొండ సైనిక్ పాఠశాలలో 9వ తరగతిలో ఎంపిక అయినట్లు మంగళవారం పాఠశాల ప్రిన్సిపల్ చినప్పరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023 జనవరి 8న హాజరై పరీక్ష రాయగా ఈనెల 24న వెల్లువడిన సైనిక్ ఫలితాల్లో 9వ తరగతిలో అర్హత సాధించారని తెలిపారు.

స్వేచ్ఛాసమానత్వంతోనే సమాజ పురోగతి

నవతెలంగాణ-తాండూర్



సమాజంలో కుల మత జాతి అసమానతలకు తావివ్వకుండా స్వేచ్ఛ సమానత్వంతో ముందుకు సాగితేనే సమాజం పురోగతి సాధిస్తుందని తహసీల్దార్ కవిత సూచించారు. మంగళవారం మండలం పోచంపల్లి గ్రామంలో మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. మాదారం సర్పంచ్ సాగరిక అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కవిత మాట్లాడారు. కుల మత జాతి అసమానత భావాల వల్ల సమాజంలో అభివృద్ధి కుంటుపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సమాజ మార్పు కోసం కులమత అంతరాలు విడనాడి జాతి సమైక్యతకు కృషి చేయాలన్నారు. ప్రజలంతా ఐకమత్యంతోసోదరా భావంతో ముందుకు సాగాలని సూచించారు. గ్రామాలలోని ప్రజలు బాల్య వివాహాలను చేయరాదని తెలిపారు. ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించి ఉద్యోగంలో స్థిరపడేలా ప్రోత్సహించాలన్నారు. ఆడపిల్లలపై వేధింపులకు పాల్పడితే పోలీసు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులచే కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆడపిల్లలపై లైంగిక వేధింపులు అరికట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు కళాశాలల్లో బాలిక సంరక్షణ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అధికారులు ప్రజల సమన్వయంతో ఆర్థిక సామాజిక నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చున న్నారు. నాలా కన్వర్షన్ లేని వ్యవసాయ భూముల్లో నిర్మాణాలు చేపడితే అనుమతులు ఇవ్వరాదని పంచాయతీ కార్యదర్శి పిడుగు సౌందర్యకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణ అంగన్‌వాడీ టీచర్ సువర్ణ, వీఆర్ఏ వేణు, సంతోష్ పాల్గొన్నారు.

రైతులు నూనె గింజ పంటల సాగుపై దృష్టి సారించాలి



నవతెలంగాణ-జన్నారం

రైతులు నూనె గింజల పంటల సాగుపై దృష్టి సారించాలని బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రాజేశ్వర్ నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రేండ్లగూడ గ్రామంలో యాసంగి నూనెగింజల సామూహిక క్షేత్ర ప్రదర్శనలో భాగంగా వేరుశనగ విత్తనాలు పంపిణీ చేసిన రైతు క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంట మార్పిడిలో భాగంగా యాసంగిలో వరి తరువాత నూనెగింజల సాగుపై దృష్టి సారించాలని అందులో భాగంగా నాణ్యమైన వేరుశనగ విత్తనాలను అందించడంతో పాటు సాగు సంబంధిత సమగ్ర యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అలాగే పంట గూడలు దిగే సమయంలో శాస్త్రవేత్తలు సూచించిన మేరకు జిప్సం వాడిన రైతు క్షేత్రాలలో గింజ పరిమాణం, నాణ్యత, రంగు బాగుందని, వేరుశనగ సాగు చేసే ప్రతి రైతు జిప్సం వాడాలని సూచించారు. తద్వారా నూనె శాతం పెరగడంతో పాటు కోత సమయం కూడా తగ్గుతుందని తెలిపారు. సమగ్ర పోషక యాజమాన్యంలో భాగంగా స్థూల, సూక్ష్మ పోషకాల లోపం చీడ పీడల వల్ల కలిగే సమస్యలను సమగ్ర పంట యాజమాన్య పద్ధతుల ద్వారా నివారించుకోవడం వంటి అంశాలపైన రైతులతో చర్చించారు. రైతులు ఎప్పటికప్పుడు పంటలో తలెత్తే సమస్యల పైన శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు సలహాలు సూచనలు ఎప్పటికప్పుడు తీసుకొని దిగుబడులు తగ్గకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తదనంతరం వరి పంట క్షేత్రాలను సందర్శించి కలుపు యాజమాన్యం కాండం తొలిచే పురుగు యాజమాన్యం పైన తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్త నాగరాజు, వ్యవసాయ విస్తరణ అధికారిని త్రిసంధ్య పాల్గొన్నారు.

వైద్యాధికారి పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ఆసిఫాబాద్ : జాతీయ ఆరోగ్య మిషన్ కింద జిల్లాలో ఖాళీగా ఉన్న వైద్య అధికారుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా వైద్యాధికారి రామకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఏఎంఎస్ వైద్యాధికారి పోస్టులు 3, యునాని వైద్య అధికారి పోస్టులు 2 ఖాళీగా ఉన్నాయని వీటిని కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేయడం జరుగుతుందని ఆసక్తి గలవారు సరైన పత్రాలతో మార్చి 6వ తేదీ లోపు జిల్లా కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఆసిఫాబాద్.తెలంగాణ.జీఓవీ.ఇన్ వెబ్సైట్ సంప్రదించాలని పేర్కొన్నారు.

'మార్చిలో వార్షిక లక్ష్యాన్ని చేరుకుంటాం'

నవతెలంగాణ-నస్పూర్



శ్రీరాంపూర్ ఏరియాలో నిర్దేశించిన 66.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి వార్షిక లక్ష్యాన్ని వచ్చే నెలలో చేరుకుంటామని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి తెలిపారు. మంగళవారం జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి నెలలో భూగర్భ గనులలో మొత్తంగా 131 శాతం ఉత్పత్తి సాధించామని, అలాగే ఉపరితల గనుల్లో 109 శాతం ఉత్పత్తి సాధించినట్లు పేర్కొన్నారు. శ్రీరాంపూర్ ఏరియా మొత్తంగా ఫిబ్రవరి నెల 114 శాతంతో ఉందని వివరించారు. శ్రీరాంపూర్ ఏరియాలో రెండు గనుల విస్తరణకు మార్చి నెలలో ప్రజాభిప్రాయ సేకరణ ఉంటుందని తెలిపారు. పిబ్రవరి నెలలో 32 మంది కారుణ్య నియామకాల కింద ఉద్యోగావకాశం కల్పించినట్లు తెలిపారు. సమావేశంలో జనరల్ మేనేజర్ త్యాగరాజు, డీజీఎంలు(పర్సనల్) గోవిందరాజు, అరవింద్, ఎస్‌ఆర్‌పి-3,3ఏ,1 ఏజెంట్ గోపాల్ సింగ్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల అధ్యయన యాత్రను జయప్రదం చేయండి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే విద్యారంగ సమస్యల అధ్యయన యాత్రను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రూప్నర్ రమేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో యాత్ర కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని బీసీ యువజన సంఘం నిర్వహించే యాత్ర జిల్లాలోని సంక్షేమ హాస్టల్లలో, బీసీ గురుకులాలల్లో, విద్యాసంస్థల్లో, జూనియర్ కాలేజీల్లో నెలకొన్న సమస్యలపై అధ్యయనం చేసి వాటి నివేదికను జిల్లా కలెక్టర్, జిల్లా ప్రజా ప్రతినిధులకు అందజేయడంతో పాటు సమస్య పరిష్కారమయ్యే వరకు కృషి చేస్తారన్నారు. యాత్రలో నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల జక్కయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తం బాలేష్, జిల్లా రైతు అధ్యక్షుడు వైరాగడే మారుతి పటేల్, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ కుమార్, యాత్ర కన్వీనర్ గడ్డల ప్రణయ్, నాయకులు కృష్ణ, సాగర్, తరుణ్, సంజు, చరణ్, సిద్ధార్థ పాల్గొన్నారు.

సాగుతో సంపన్నులను చేస్తాం

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

తక్కువ నీటి వనరులున్నప్పటికీ బెంగాళీలు తమ వ్యవసాయాన్ని బిన్నపద్ధతిలో లాభసాటిగా చేస్తున్నారని, బీజేపీ అధికారంలోకి వస్తే సాగు నీటి సౌకర్యాలు కల్పించి సాగుతో సంపన్నులను చేస్తామని బీజేపీ సిర్పూర్ నియోజకవర్గ నాయకులు పాల్వాయి హరీష్ అన్నారు. ప్రజా గోస బీజేపీ భరోసా శక్తి కేంద్రం స్ట్రీట్ కార్నర్ సమావేశం మంగళవారం ఈజ్ గాం మార్కెట్, విలేజ్ నెంబర్ 4, విలేజ్ నంబర్ 5, విలేజ్ నంబర్ 12లో నిర్వహించారు. పాల్వాయి హరీష్ మాట్లాడుతూ బెంగాలీలకు అప్పర్ డ్యాం, లోయర్ డ్యాం, అడ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందిస్తే కూరగాయలు పండించి, బ్రహ్మాండంగా వ్యవసాయం చేసి మట్టిలో బంగారాన్ని పండించే అవకాశం ఉందన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే నజ్రూల్ నగర్ లోని 13 గ్రామాలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. బెంగాళీల సమస్యలపై పోరాటాలను నిర్మిస్తామని, రాబోయే ఎన్నికల్లో బీజేపీ అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్, ప్రభారి రాజమౌళి గౌడ్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాళిదాస్ ముజుందార్, రాష్ట్ర బీసీ మోర్చ కార్యవర్గ సభ్యులు గోలెం వెంకటేష్, మండల అధ్యక్షులు బికాస్ ఘరామి, మండల ఇన్‌ఛార్జి పుల్ల అశోక్, మండల ప్రధాన కార్యదర్శులు జాడి దీపక్, డోంగ్రి కార్తిక్, శక్తి కేంద్రం ఇన్‌ఛార్జి సమీర్ గుప్తా, నీల్ కమల్, లోనారే రవీందర్, అషుతోష్ మండల్, మందడే సుధాకర్, ఓంప్రకాశ్, రమేష్, శంకర్, రతన్, త్రినాథ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.